


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 29 ఆగస్టు 2025 18 పేజీలు


అప్పుడైనా.. ఎప్పుడైనా స్పందించేది

# ఒకే ఒక్కడు..!





సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన ఘటన పీసీసీ చీఫ్ దిష్టి బొమ్మ దహనం చేసిన సంఘటనపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాత్రమే చురుగ్గా స్పందించడం కాంగ్రెస్ శ్రేణుల్లో పెద్ద చర్చకు దారితీసింది. 2లో

- పార్టీలో స్పందించేది కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఒక్కడేనా...
- సాక్షాత్తు పిసిసి అధ్యక్షుడిని విమర్శించినా.. మాట్లాడే వారు లేరా..
- మిగతా నేతలు ఎందుకు మౌనం..?
- నేతలపై మండిపడుతున్న కార్యకర్తలు
- కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చకు దారితీసిన వైనం...

భారీ వర్షాలతో

## రాజన్న సిరిసిల్ల జిల్లా అతలాకుతలం



- వరద నీటితో జన జీవితం అస్తవ్యస్తం
- పొంగిపొర్లుతున్న వాగులు, మత్తడి దుంకుతున్న చెరువులు 2లో
- ఉగ్రరూపం దాల్చిన ఎగువ మానేరు డ్యాం
- ముందస్తు చర్యలు తీసుకున్న అధికారులు

సూర్య, రాజన్న సిరిసిల్ల

గోదావరి జలాలకు గుండెకాయ

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వచ్చిన నివేదికను అసెంబ్లీలో చర్చించి చర్యలు తీసుకుంటాం
- ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

సూర్య-గోదావరిఖని



2లో



వాడవాడలా కొలువైన

## గణనాథుడు..

- ఘనంగా వినాయక చవితి వేడుకలు 8లో
- తొలి, రెండవ రోజు అంబరాన్నంటిన సంబురాలు

సూర్య, మెట్‌పల్లి



## అప్పుడైనా.. ఇప్పుడైనా స్పందించేది

# ఒకే ఒక్కడు..!



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం ఉప్పరమల్యాల నుండి గంగాధర వరకు జనహిత పాదయాత్రలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొని 42% బీసీ రిజర్వేషన్లు, ఓట్ల చోరీ అంశాలపై కేంద్రా న్ని, ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను తీవ్రంగా విమర్శిం చారు. అయితే ఈ పాదయాత్ర తర్వాత మరు సటి రోజే బీజేపీ కార్యకర్తలు కరీంనగర్‌లో పీసీ సీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయడంతో పాటు, ఆయన ఫోటో ఉన్న ఫ్లెక్సీలకు పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఈ సంఘటన కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణుల్లో కలకలం రేపినా, అరగంటలోనే నరేందర్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. సమాచారం అందుకున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెంటనే కదిలి, సిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేయడమే కాకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఫ్లెక్సీ బోర్డులు కూడా తగలబెట్టారు. మరుసటి రోజు అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించి బీజేపీని ఘాటుగా నిలదీశారు.

### మిగతా నేతలు ఎందుకు మౌనం..?

ఈ ఘటనపై సిటీ కాంగ్రెస్ వర్గాల్లో పెద్ద ప్రశ్న లేస్తోంది. పీసీసీ చీఫ్ ఫోటోకు పెట్రోల్ పోసి తగలబెట్టినా, కరీంనగర్‌లో ఉన్న మిగతా నాయకులు ఎవరూ స్పందించలేదు. సోషల్ మీడియా కాంగ్రెస్ గ్రూపుల్లో వెంటనే రియాక్ట్ కావాలని కాల్స్ పెట్టినా, ఎవరూ రాలేదు. కనీసం ఖండన పత్రికా ప్రకటనలు కూడా విడుదల చేయలేదు.

“పార్టీ కష్టకాలంలో నరేందర్ రెడ్డి మాత్రమే రోడ్డు మీదికి దిగారు. ఇవాళ్టి పరిస్థితుల్లో ఏ సంఘటనకైనా ఆయనే ఫ్రంట్‌లో ఉంటున్నారు. మిగతా వాళ్లు ఎక్కడు న్నారు? ఎప్పుడూ ‘నేను ఇంచార్జ్ అవుతా.. పార్టీని పరుగులు పెట్టిస్తా’ అని చెప్పుకునే సోకాల్ లీడర్లు ఎందుకు కనిపించరే?” అని కార్య కర్తలు మండిపడు తున్నారు.

### సోకాల్ లీడర్ల వైఖరిపై విమర్శలు

కార్యకర్తల వాదన ప్రకారం మిగతా నాయకులు “కరీంనగర్‌లో పార్టీ బలహీనంగా ఉంది” అంటూ ప్రచారం చేయడం, గ్రౌండ్‌లో ఉండకుండా పార్టీ ఇమేజ్ దెబ్బతీయడం తప్పా, కష్టకాలంలో రోడ్డెక్కడం లేదు.

“పార్టీ బలహీనంగా ఉందని చెప్పే వాళ్లే పార్టీకి నష్టం చేస్తున్నారని, అగ్రనాయకుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్తాం” అని కొందరు సీనియర్ కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే పార్టీ కోసం కష్టకాలంలో రోడ్డెక్కేది ఎప్పటిలాగే నరేందర్ రెడ్డేనా..? లేక మిగతా నాయకులు కనీసం ఇప్పుడు కదులుతారా..? ఈ సంఘటన రానున్న రోజుల్లో కాంగ్రెస్‌లో నేతల తీరుపై కొత్త చర్చలకు నాంది పలికింది.







## మామిండ్లవాడలో వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం భక్తులకు అన్నదానం జరిపారు. వినాయక మంటపం వద్ద వినాయక విగ్రహానికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు సిటి సెంట్రల్ గజానన భక్తమండలి అధ్యక్షులు క్యాస ఉపేందర్ అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమాదేవి, కే. శోభారాణి, కల్లేపల్లి రోషే%శీ%దర్, క్యాస కృప, మరాటి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రాధిక, రేవతి, అశోక్, నవ్య, ప్రవళిక, పింకి, సౌందర్య, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన హైస్కూల్ గ్రౌండ్ మైదానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం కురిసిన వర్షానికి జలమయమైంది. మైదానం నుండి నీరు బయటకు వెళ్లే మార్గంలో ఇటీవల కాంట్రాక్టర్ మట్టి పోశారు. దీంతో వర్షపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో మైదానం అంతా నీటితో నిండి చిన్న జలాశయంగా మారిపోయింది. మైదానమంతా నీరు ఉండడంతో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో ఆయన పనులు చేయించడంతో మైదానంలోని నీరంతా బయటకు వెళ్ళింది.



## భారీ వర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా అతలాకుతలం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

భారీ వర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా అతలాకుతలమైంది. వీధులన్నీ వరద నీటితో నిండిపోవడంతో జన జీవితం అస్తవ్యస్తమైంది. మంగళవారం రాత్రి ప్రారంభమైన వర్షం జిల్లాలో వినాయక చవితి పర్వదినమైన బుధవారం తో పాటు గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. జిల్లాలో అత్యధికంగా ఇల్లంతకుంట, గంభీరావుపేట మండలాలలో 131 మిల్లీమీటర్ల పైగా వర్షపాతం నమోదయింది. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో గురువారం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. గంభీరావుపేట మండలంలో తోపాటు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షం కురవడంతో ఎగువ మానేరు డ్యామ్ కు భారీగా వరద నీరు చేరుకుంది.దీంతో ముత్తడి దుముకుతున్న ఎగువ మానేరు ఉగ్రరూపం దాల్చింది.ముందస్తుగా అప్రమత్తమైన అధికారులు ఎగువ మానేరు డ్యామ్ తో పాటు మానేరు నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. పాల్వంచ వాగు బ్రిడ్జి పై నుండి ప్రవహించడంతో సిరిసిల్ల నుండి కామారెడ్డికి రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం సిరిసిల్ల ఎగువ మానేరు బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్, కామారెడ్డి వరద బాధితులను పరామర్శించాల్సి ఉన్నప్పటికీ రోడ్డు కోతకు గురి కావడంతో వెనదిరిగి పోయారు. అయితే బుధవారం పశువులను మేతకు తీసుకెళ్లిన నలుగురు వ్యక్తులు మానేరు నదిలో చిక్కుకుపోవడంతో వారిని రక్షించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతెతో పాటు అధికారులు అహర్నిశలు శ్రమించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఎగువ మానేరు కు చేరుకొని బాధితుల రెస్క్యూ చర్యలను పర్యవేక్షించారు. బుధవారం బాధితులకు డ్రోన్ల ద్వారా ఆహారం అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేంద్రమంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ లు ఫోన్ ద్వారా బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. గురువారం ఆర్మీ హెలికాప్టర్ ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. మరోవైపు ఎగువ మానేరు మత్తడి దూకడంతో సిరిసిల్ల మానేరు వాగుకి భారీగా వరద నీరు చేరుకుంది. జలకల సంతరించుకున్న మానేరు సుందర దృశ్యాన్ని వీక్షించేందుకు భారీగా జనాలు సిరిసిల్ల పట్టణంలోని మానేరు వంతెన, బతుకమ్మ ఘాటుకు చేరుకున్నారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప వీధిలోకి రావద్దని దూర ప్రయాణాలు చేయొద్దని అధికారులు సూచిస్తున్నారు.



## గోదావరి జలాలకు గుండెకాయ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్

**సూర్య-గోదావరిఖని:**



గోదావరి నదిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమైన భౌగోళిక ప్రదేశం వద్ద శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించడం జరిగిందని, ఇప్పుడు ఇదే ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజలకు, రైతులకు గుండెకాయల మారిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును ముఖ్యమంత్రి పరిశీలించారు. ముందుగా గోలివాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న సీఎం కు స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద నీరు తదితర వివరాలను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి జలాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించడం జరిగిందని, రాష్ట్ర ప్రజల అవసరాల కోసం నీళ్లను ఇక్కడి నుంచే తరలించడం జరుగుతుందని చెప్పారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలకు ఒకే రకమైన సాంకేతిక సమస్యలు ఉన్నాయని సమస్యలు ఉన్నాయని వాటి రిపేరు అంశంపై నిపుణులతో చర్చించడం జరుగుతుందని చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు అతి తెలివితేటలతో ఈ బ్యారేజి లను నిర్మించారని, వీటిలో నీటిని నిలువ చేస్తే వాటి సమీప గ్రామాల ప్రజలు ముంపుకు గురై గ్రామాలు తుడుచుకుపెట్టుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ పెట్టాక చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీఎం వెంట ఇరిగేషన్ సి.ఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# కలెక్టర్, ఎస్పీ గ్రేట్ ఆఫీసర్స్...

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**- - కేంద్ర హెూం శాఖ సహయ మంత్రి బండి సంజయ్ దగ్గరుండి పర్యవేక్షించి... క్షేమంగా తరలించి...**

**- ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన ఏడుగురు క్షేమం**

**మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణ**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించి.. క్షేమంగా తరలించారు. ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని కొనియాడి, వారికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల స్వామి, పిట్ల మహేష్, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, మరో ఇద్దరు బిసే ప్రదీప్, బిసే ఛాయా అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు.

**- ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ల ద్వారా...**

ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని హకీంపేటలోనే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలిక్యాప్టర్లు 2చేరుకొని క్షేమంగా గమ్యం చేర్చారు.



**- ఎప్పటికప్పుడు పర్యవేక్షణ...**

ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితి పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారికి సహాయం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయమే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేరుకొని క్షేమంగా చేరుకున్న వారిని పరామర్శించారు.

**- క్షేమంగా ఇంటికి...**

ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయి ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి గితే అక్కడికి చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు అక్కడే ఉన్నారు. లింగన్నపేటలో వాగులో చిక్కుకుపోయిన ప్రవీణ్ ను క్షేమంగా ఒడ్డుకు చేర్చే వరకు కలెక్టర్, ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షించి.. ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి సలహాలు సూచనలు అందించారు. గురువారం ఉదయమే మళ్లీ ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్దకు కలెక్టర్, ఎస్పీ చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించారు. ప్రాజెక్టులో నీటి మట్టం, ఎగువ నుంచి ఎంత వస్తుందని ఆరా తీస్తూ.. ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారికి మనోధైర్యం కల్పించారు. ఏడుగురు క్షేమంగా గమ్యం చేరుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసి దగ్గరుండి అందరిని క్షేమంగా తరలించడంలో విశేష కృషి చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని, వారికి అధికార యంత్రాంగాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం - మానేరు జలాలకు కలెక్టర్, ఎమ్మెల్యే పూజలు**

**- మధ్య మానేరు రిజర్వాయర్‌లో నీటి మట్టంపై ఆరా**

**సూర్య బోయినపల్లి**

రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాణం ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.బోయినపల్లి మండలంలోని మధ్య మానేరు రిజర్వాయర్ వద్ద మానేరు జలాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకొని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఆరా తీశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం ఎంత ఉందో నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులోకి సిరిసిల్ల మానేరు వాగు, వేములవాడ మూలవాగు నుంచి, ఎస్ఆర్ ఎస్పీ, వరద కాలువ నుంచి వరద ప్రవాహం వస్తుంది.ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 27.



5 టీఎంసీలు కాగా, 21.5 టీఎంసీలు నీరు ఉందని, 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని, ఔట్ ఫ్లో 57 వేల క్యూసెక్కులు ఉందని అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసిన చేస్తున్న సమయంలో ప్రజలను రైతులను అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని ఆదేశించారు. ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన రైతులను సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా క్షేమంగా గమ్యం చేర్చారని వివరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే దగ్గరుండి ముమ్మర చర్యలు చేపట్టారని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డీఈలు శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన ఎన్డిఆర్ఎఫ్ బృందం...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ శివారులోని మానేరు వరదలో చిక్కుకున్న ప్రవీణ్ ను అర్ధరాత్రి 1గంటకు రేస్క్యూ చేసి సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన ఎన్డిఆర్ఎఫ్ బృందం.. దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితె. సీఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్ ఐ అనిల్ కుమార్ తహసిల్దార్ మారుతీ రెడ్డి ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



## రాజన్న దర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య,వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమ శాఖ మాత్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించడంతో పాటు స్వామివారికి ప్రీతి పాత్రమైన కోడె మొక్కు చెల్లించారు.అటు తదుపరి కళ్యాణ మండపంలో వేద పండితులు,ఆలయ అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించారు.వారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి రాధాబాయి స్వామివారి శేషవస్త్రం సమర్పించి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి జి.శ్రవణ్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, టెంపుల్ పరిశీలకులు నూగూరి నరేందర్, ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య,వేములవాడ**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి,లక్ష్మీ గణపతి స్వామిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం వేములవాడ పట్టణంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు.వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. వినాయక ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు మండపాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపలకు ఉచితంగ విద్యుత్ అందజేస్తుందని అన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు ఏలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.

## మట్టి గణపతికి జై...

**- తడగొండలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో మట్టి గణపతికి పూజలు**

**సూర్య బోయినపల్లి**



మట్టి వినాయకులను ప్రతిష్టిస్తే పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు శతాబ్ద కాలంగా పీడిస్తున్న అతిపెద్ద సమస్య పర్యావరణ కాలుష్యం ఈ సమస్యతో సమస్త జీవరాశులపై ప్రభావం చూపుతుంది. వినాయక చవితి సందర్భంగా బోయినపల్లి మండలం తడగొండలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం మట్టి గణపతి ప్రతిష్టించి పూజలు నవరాత్రులు చేస్తున్నారు సకల విఘ్నాలు తొలగించలని గణపతిని పూజిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్‌లో వినాయక చవితి వేడుకలు

**సూర్య చందుర్తి**



సింగపూర్ దేశంలో ఎస్‌టిఎస్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర టెంపుల్ పీజీ హాల్‌లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగువారు అందరూ ఒకచోట చేరి వినాయకుని పండుగ జరుపుకున్నారు. అనంతరం వినాయకునికి వేద పండితులతో పూజా కార్యక్రమం జరిపించి ఆ తర్వాత తీర్థ ప్రసాదం భక్తులకు సొసైటీ వారు అందజేసారు. సుమారు 400 మంది ప్రవసా భారతీయ దంపతులు ఈ పూజలో పాల్గొన్నట్లు ఎస్‌టీఎస్ అధ్యక్షులు చరవాణి ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌టీఎస్ ప్రెసిడెంట్ బొమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డి, జ్యోతిప్ప రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నగేష్,సుప్రియ, స్వాతి,అనిల్,కోటిరెడ్డి,మహేష్, కాశిరెడ్డి, జనార్దన్ రెడ్డి, సమ్మయ్య, బైరి రవి, ముదిరాజ్,పెద్ది శేఖర్ రెడ్డి, రాజేందర్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

### అధికారులంతా అప్రమత్తంగా ఉండి

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ - కల్వర్టులను పరిశీలించిన కలెక్టర్**

**సూర్య,రాయికల్**

జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి,ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలనీ,ప్రజలకు ఇబ్బంది కలిగితే వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.గురువారం జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి రాయికల్ మండలంలోని రామాజీపేట,మైతాపూర్,ఇటిక్యాలలో లోలెవెల్ వంతెనలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. అధికారులతో మాట్లాడిన కలెక్టర్ వర్షాల ప్రభావం,నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి,అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు,వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లా ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, మండల తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,ఇరిగేషన్ శాఖ డి.ఈ భాస్కర్,సి.ఐ.లు,రాయికల్ ఎస్సై సుధీర్ రావు,పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, మున్సిపల్,పంచాయతీ రాజ్ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరులో భారీ వినాయక ప్రతిష్టాపన



**సూర్య కోరుట్ల రూరల్**

రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక ప్రతిమను గ్రామంలోని పురవీధుల గుండా నీళ్ల తాళాలు భాష భుజంత్రీలతో స్వామివారిని ఎదుర్కొన్నారు స్వామివారికి మహిళలు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.మహిళ సోదరీమణులు,గ్రామ ప్రజలు మంగళహారతులతో పురవీధుల నుండి వినాయక విగ్రహాన్ని తీసుకువెళ్లి గణపతి నవరాత్రి ఉత్సవం సందర్భంగా గ్రామంలో అరిష్టాలు తొలగి విఘ్నేశ్వరుని దయతో ఆయురారోగ్యాలు సకల సంతోషాలు వెల్లివిరియలని అ విఘ్న వినాయకుడిని వేడుకున్నామని గ్రామ మాజీ సర్పంచ్ వనస్థలిపురం అంజయ్య తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలోని గ్రామపుర ప్రముఖులు అన్ని యువజన సంఘాల యువత, గ్రామ ప్రజలందరూ పాల్గొని ఎలాంటి విఘ్నాలు లేకుండా మంచి వ్యవసాయం వాణిజ్యం వ్యాపారం ఆయురారోగ్యాలతో చిరు సంపదలతో తులతూగేలా ఆశీర్వాదం ఇవ్వాలని అందరూ కోరుకోవడం జరిగిందని ఈ సందర్భంగా రెయిన్బో యూత్ సభ్యులందరికీ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ యొక్క పూర్తి కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక ప్రత్యేక దృష్టితో మాకు సహకరించారని ఎలాంటి కరెంటు సంబంధించి భారీ విగ్రహం కావడంతో. వారి సేవల్ని వినియోగించుకొని ఎలాంటి హాని జరగకుండా జాగ్రత్తగా తీసుకువెళ్ళ ప్రతిష్టాపన చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ వి.అంజయ్య తెలియజేశారు.గణపతి దేవుని ఆశీస్సుల కొరకు గల్ఫ్ దేశం నుండి. ప్రత్యేకంగా వచ్చిన యూత్. కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్నటువంటి రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి దేవుడి యొక్క ప్రతిమను రెండు నెలల ముందే ప్రత్యేకంగా తయారు చేయించిన యూత్ సభ్యులు గణనాథుని ఆశీస్సుల కొరకు గల్ఫ్ దేశం నుండి ఎండి ఇమ్రాన్, పుల్లూరి రాహుల్, చెక్కపల్లి వంశీ, తదితరులు దుబాయ్, మస్కట్, సౌదీ అరేబియా, నుండి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అయినటువంటి అనిల్, నిఖిల్ మల్లికార్జున్, సంజయ్ తదితరులు ఉన్నారని తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలియజేశారు.

# స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**- నిబంధనలు అతిక్రమించిన ఏడు స్కానింగ్ సెంటర్లకు నోటీసులు జారీ - డిఎం అండ్ హెచ్వో డా. ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం రోజున జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య అధికారి అధ్యక్షతన జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న రెండు స్కానింగ్ రిజిస్ట్రేషన్ సెంటర్స్ /రెన్యువల్ సెంటర్స్ కు అనుమతి ఇచ్చే విషయం గురించి సలహా సంఘ సభ్యులతో చర్చించారు. కమిషనర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు అతిక్రమించిన ఏడు స్కానింగ్ సెంటర్లకు హెచ్చరిక నోటీసులు జారీ చేయడం గురించి వివరించారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీతో చర్చించారు. ప్రతినెల ఫామ్ ఎఫ్, ఆన్లైన్ పోర్టల్‌లో పొందుపరుచడం. 5వ తారీఖు లోపల వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో సమర్పించవలెనని సూచించారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ గర్భవతిగా నమోదు అయినప్పటి నుండే ఆశా కార్యకర్తలు ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేయవలెనని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 80 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ సి హెచ్ ఐ డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ,డాక్టర్ విశ్వభారతి, డాక్టర్ సాయి సుధా,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తౌటు రామచంద్రం, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు నిర్మించకుపోవడంతోనే ఇండ్లు మునిగిపోయాయి

**- కాంట్రాక్టర్ తీరుపై మాజీ కౌన్సిలర్ శ్రీధర్ ఆగ్రహం**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో మంజూరైన మురుగు కాలువలు నిర్మించకపోవడంతోనే నాలుగవ వార్డులో వరదకు కాలనీ ముంపుకు గురైందని మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. నాలుగవ వార్డులో అభివృద్ధి నిధులు మంజూరైన మురుగు కాలువలు నిర్మించకుండా ఇతర ప్రాంతంలో నిర్మించడంతో, కొద్దిపాటి వర్షానికి మునుగుతు న్నాయని ఆరోపించారు.సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంలో అక్రమలపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ,అయినా అధికారులు స్పందించడం లేదని వెంటనే అధికారులు స్పందిం చి, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని కాలనీవాసులు ఇబ్బందులు తీర్చాలని కోరారు.

## భారీ వర్షం... స్థంభించిన జనజీవనం...

- పొంగి పొర్లుతున్న వాగులు వంకలు
- పలు ప్రాంతాల్లో ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు
- విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





జగిత్యాల జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షంతో జిల్లాలో జనజీవనం స్తంభించిపోయింది. విద్యాశాఖ గురువారం పాఠశాలలకు సెలవు ప్రకటించింది. సారంగాపూర్ మండలం రేచపల్లిలో పలు ఇళ్లలోకి నీరు చేరింది. సారంగాపూర్ లోని పలు ఇళ్లలో నీరు చేరింది. రాయికల్ మండలంలో వాగులు వంకలు పొంగిపొర్లుతుండగా లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జగిత్యాల పట్టణంలోనూ టవర్ సర్కిల్, మహాలక్ష్మి నగర్ ప్రాంతాల్లో వరద నీరు పొంగిపొర్లుతుంది. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌లు లోతట్టు ప్రాంతాలు, గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయాలని సూచించారు.

## గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి**

**సూర్య మల్లాపూర్**



గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వస్తున్న వరద నీరు గోదావరి, వాగులు వంకలు, కాలువల్లో ఉధృతి క్రమేపి పెరుగుతుందని వీటిని దాటడానికి, సందర్శించటానికి ప్రజలు ప్రయత్నాలు చేయవద్దని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంత ప్రజలకు రక్షణ చర్యలు తీసుకువాలని ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట మెట్‌పల్లి సిఐ వి.అనిల్, మల్లాపూర్ ఎస్ఐ కె.రాజు వున్నారు.

## బంటుపేటలో కొలువైన గణపయ్య...

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని బంటుపేట కాలనిలో బంటుపేట యువసేన ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుణ్ణి ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తు లకు తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్య క్రమంలో బంటుపేట యువసేన అధ్యక్షుడు బిట్లుగు కార్తీక్, కారం నరేష్, గుమ్మడి రవి, కంబ అశోక్, బొలుమల్ల కిరణ్, బర్ల రవి, గుమ్మడి విక్రమ్, కారం కిషోర్, కంబ సురేష్, కారం శివ తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో సంస్థల ముసాయిదా బిల్లు

**- అభ్యంతరాల 30 తేదీ వరకు పాటు పరిశీలన మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని 15 గ్రామాలలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల ముసాయిదా బిల్లులను గ్రామ పంచాయతీల వార్డుల వారిగా ముసాయిదా పౌరుల లిస్టులను, పోలింగ్ స్టేషన్‌ల జాబితాలను మండలంలోని అన్ని గ్రామాలలో, మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించడం జరిగిందని, అభ్యంతరాలను ఈ రోజు నుండి 30వ తేది వరకు లిఖిత పూర్వకంగా తీసుకొని పరిష్కరిస్తామని, మండల అభివృద్ధి అధికారి వి.రామకృష్ణ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శుక్రవారం 29 ఆగస్టు 2025



## ప్రజాప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు

### - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



సూర్య ఎలిగేడు

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ఎలిగేడు మండలం శివపల్లిలో బుధ వారం రోజున సి.సి రోడ్డు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 30 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ 21 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు బోనస్ చెల్లించామన్నారు.యాసంగిలో 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతులకు 9 వేల కోట్లు రైతు భరోసా అందించి రికార్డు సృష్టించామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. అలాగే రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్‌లో పెడుతూ రైతులను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. బిజెపి 8 మంది ఎంపిలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కొట్లాడి రాష్ట్ర రైతాంగానికి యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పంటలకు నానో యూరియా వాడితే మంచి ఫలితం ఉంటుందని, నానో యూరియా వల్ల మొక్కలపై పిచికారీ చెయ్యడం వల్ల చీడ పురుగులు నివారించవచ్చని అన్నారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుగ్యాల సంతోష్ రావు, దుగ్యల రాంచందర్ రావు, అమ్ముల ఓదెలు, అమ్ముల రాజు, వెంకటేశ్వర్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

- పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధ వారం నుండి ప్రారంభం కాగా ప్రజలంతా ఆనందోత్సవాల నడుమ జరుపుకుంటున్నారు. అయితే భారీ వర్షాల కారణంగా మండపం నిర్వా హకులు, భక్తులు జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సూచించారు.వినాయక మండపాల వద్ద వర్షం కురిసే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు విద్యుత్ స్తంభాల వద్దకు ప్రజలు వెళ్లకూడదని సూచించారు. మండపాలకు కరెంటు సరఫరా చేసే విద్యుత్ వైర్లను సురక్షితంగా ఏర్పాటు చేయాలని, నీరు నిలిచే చోట వైర్లు లేకుండా చూసుకోవాలని అన్నారు.భారీ వర్షాల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా మండపాల వద్ద డీ జే లు పూర్తిగా నిషేధించడం జరిగిందని, గణేష్ నిమజ్జనం రోజున పోలీసులు సూచించిన నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వినాయక మండప నిర్వాహకులకు ఏసిపి సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

### - లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



సూర్య మంథని

మంథని మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విస్తృతంగా పర్యటించారు.మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. మంథని మున్సిపాలిటీ సంబంధించి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సేగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరా లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణం లో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటు వంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయా లని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఛాంపియన్ చికితకు ఘన స్వాగతం...

- భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ దేశాలలో రెపరెపలాడించిన చికిత
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సూర్య ఎలిగేడు



అండర్ 21 కేటగిరి ఫైనల్‌లో కొరియాకు చెందిన పార్క్ యేరీన్ పై విజయం సాధించి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన కుమారి తానిపర్తి చికితకు హైదరా బాద్ రాజీవ్ గాంధీ విమానాశ్ర యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్‌తో కలిసి ఘన స్వాగతం పలికారు. ఆర్చరీ పోటీలలో భారతదేశం తరపున పాల్గొని విశ్వ విజయతగా నిలిచిన చికిత భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ దేశాల్లో రెపరెపలాడి చిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులకు 2024-25వ ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలపై 35 శాతం వాటా చెల్లించాలని, పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ-3 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి మేనేజర్లకు, ఇంజనీర్లకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రభుత్వ సంఘం ఐఎన్టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందాయని అన్నారు. నిత్యం కార్మికుల కోసం పనిచేసే టీబీజీకేఎస్ మరొకసారి కార్మిక హక్కుల రక్షణకు కొత్త హక్కుల సాధనకు పెండింగ్ హక్కుల పరిష్కారం దిశగా దశలవారీ పోరాటం చేపట్టిందని, ఇందులో భాగంగా నల్ల బ్యాడ్జీలతో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జనరల్ మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని, సెప్టెంబర్-02వ తేదీన కొత్తగూడెంలో ధర్నా నిర్వహించి సమస్యల సాధనకు కృషి చేయడం జరుగుతుంది అన్నారు. ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు వినయ్ కుమార్, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో వివి గౌడ్, గొర్రె క్రాంతి కుమార్, పూసాల శేఖర్, సెక్యూరిటీ డిపార్ట్మెంట్‌లో ఈసంపల్లి రమేష్, దేవరకొండ తిరుపతి, పొన్నం సదానందం, జీఎం కార్యాలయంలో ఎండి. షరీఫ్, స్వామి, నాయకులు దాసరి మల్లేష్, చిప్ప సురేష్, గండి శ్రీనివాస్ గౌడ్, కొప్పుల సురేష్, గట్టు శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్, కలగూర నితిన్, శివశంకర్, కొత్తపల్లి సదానందం, పలకపాటి రామయ్య, హరికిరణ్, కాసర్ల తిరుపతి, పోతరాజు శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం ఏర్పాటుకు దాతల విరాళాలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వైకుంఠ రథం లేని కారణంగా కాల్వ శ్రీరాంపూర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయంపై గ్రామస్తులతోపాటు చుట్టుపక్క గ్రామాల వ్యాపారులు, ఉద్యోగులు విరాళాలు అందజేశారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు మూల రమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందజేసి తమ ఉదారత చాటుకున్నారు. గురువారం పలువురు వ్యాపారులతో పాటు ఉద్యోగులు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గాజుల వేన సదయ్య, మాదాసు సతీష్, ఆరెల్లి సుజాత రమేష్,మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్, మార్కెట్ డైరెక్టర్లు ఏనగంటి రవి,ధ్యాగేటి రామచంద్రం, రాజిరెడ్డి,కుర్రె రమేష్ పాల్గొన్నారు.

# పార్వతి తనయ పాహిమాం... పాహిమాం...

**- ఆకట్టుకున్న వినాయకుని విగ్రహాలు - భక్తి శ్రద్ధలతో పూజలు**

**- వాడవాడాలా కొలువైన బొజ్జ గణపయ్య - ఘనంగా వినాయక చవితి వేడుకలు**



**సూర్య,ముస్తాబాద్**

వినాయక చవితి పండుగను బుధవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్తాబాద్ పఠనంతో పాటు మండలంలోని గ్రామాలలో కూడా పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఇంటింటా మామిడాకులు కట్టి,పూల తోరణాలతో నింపి బొజ్జ గణపయ్యకు పూజలు చేశారు. అలాగే దుకాణాలు,వ్యాపార సంస్థల్లో కూడా పూజలు జరిపారు.

**- పర్యావరణ ప్రేమికుడిగా...**

ముస్తాబాద్ పట్టణం వెంకటేశ్వర గుడి ఆవరణలోని ధర్మశాలలో పర్యావరణ ప్రేమికుడిగా స్నేహశీలా యూత్ సభ్యులు ఏడవసారి మట్టి వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయాలని యూత్ సభ్యులు తెలిపారు.



**- విభిన్న రూపాలలో గణపయ్య...**

'వక్రతుండ మహాకాయ..కోటి సూర్య మహాప్రభ' అంటూ అడ్డంకులను తొలగించే వినాయకుడి స్తుతితో మండలం మార్మోగింది. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు,అలంకారాల్లో గణపతిని భక్తి శ్రద్ధలతో ఆరాధించుకున్నారు. మండలంలోని పోతుగల్ గ్రామంలో మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 ఫీట్ల భారీ వినాయకుడిని చూసి తరించడానికి భక్తులు బారులుదిరారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన నాట్యరూప అలంకారంలో (15 ఫీట్ల) వినాయకుడు మండల వాసులను అమితంగా ఆకట్టుకున్నాడు.



## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితె**

**3సూర్య, వేములవాడ**



హత్యకు కారణమైన నిందుతుడికి జీవిత ఖైదు, 1000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి నీరజ గురువా రం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ముస్తాబాద్ మండలం కొండాపూరుకు చెందిన సిర్రం మహేష్ అనే వ్యక్తి వేములవాడలో కిరాయికి ఉంటూ కూలి చేసుకుంటున్నాడు. అతనికి దర్ర తిరుపతితో పరిచయం ఏర్పడి తన రూమ్ లో ఉంచుకొనగా దర్ర తిరుపతి మద్యంకు బానిస అయ్యి, రూమ్ రెంట్ ఇవ్వకుండా, సిర్రం మహేష్ని వేధించగా,సిర్రం మహేష్ రెంట్ కట్టి,మద్యం త్రాగకుండా ఉంటేనే రూంలో ఉండు లేదు అంటే రూమ్ నుండి బయటకు వెళ్లగొడుతా అని అందరి ముందు అన్నందుకు, దర్ర తిరుపతి అందరి ముందు నా పరువు తీసిన మహేష్ ను ఎలాగైనా చంపాలి అనే ఉద్దేశ్యంతో ఏప్రిల్ 1, 2024 రోజున రూమ్ లో సిర్రం మహేష్ పడుకున్న సమయంలో దర్ర తిరుపతి పెద్ద సిమెంట్ రాయి తో మహేష్ తలపై భాది చంపాడు. ఈకేసులో మహేష్ భార్య అయినటువంటి పద్మ ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు రిమాండ్కు పంపించడం జరిగింది. తరువాత సిఐ వీరప్రసాద్ కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్లు కోర్టులో 17 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన దర్ర తిరుపతికి జీవిత ఖైదీతో పాటు1000 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పైకేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి విచారణ అధికారి సీఐ వీరప్రసాద్, ప్రస్తుత సి.ఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు,కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్...

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, హరితనగర్, కృష్ణ కాలనీ ఆబాదీ జమ్మికుంట ప్రాంతాలలో మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్లు పలు వార్డులలో తిరిగి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారని, గురువారం ఉదయం నుండి తహసీల్దార్ వెంకట రమణ, పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలుగా బుధవారం రాత్రి నుండి మున్సిపల్ శానిటేషన్ అధికారుల, సిబ్బంది పని చేశారని, రాబోయే మరో రెండు



రోజుకు అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముందుగానే శిథివస్థలో ఉన్న పలు ఇండ్లను నోటీసులు ఇచ్చి కూల్చి వేశామని, మిగిలిన మరికొన్ని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారు చుట్టాల ఇంటికి, సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్ళాలని ఆయన సూచించారు. ఈ వర్షాల వల్ల అంటువ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఫోగింగ్, బ్లీచింగ్, లైన్ మిక్స్ చేశామని, గత 15-20 రోజుల క్రితం నీరు నిల్వ ఉన్న చోట గం ఫిష్, ఆయిల్ బాల్స్ వేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ఇండ్లలో నీరు నిల్వ ఉన్న తొట్టిలో, కొబ్బరి బొండాలలో, టైర్లతో పాటు పలు వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దాని వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ వర్ష కాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు, మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు ఉన్నారు.

## వర్షాల నేపథ్యంలో విద్యుత్ భద్రతా చర్యలు తీసుకోవాలి

**- టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**

టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గురువారం కరీంనగర్ సర్కిల్ ఆఫీసులో లోడ్ మానిటరింగ్ సెల్ను పరిశీలించారు. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరా, సబ్స్టేషన్లు, లైన్ల పనితీరును తనిఖీ చేసి, ప్రమాదాలు జరగకుండా అధికారులు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయక మండపాల్లో ప్రత్యేక



జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి ఉద్యోగి సెలవుపై వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో SE మేక రమేష్ బాబు, డీఈలు, ఏడీలు, ఏఈలుతదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్**

**సూర్య బోయినపల్లి**



రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా భారీ వర్షాలు ఉన్నందున బోయినపల్లి మండల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళద్దని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురువారం తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నందున ప్రజలు విద్యుత్ వైర్లకు, స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండవద్దని తెలిపారు. విద్యార్థులు యువకులు వాగుల పొంటి, చెరువుల పొంటి వెళ్ళవద్దని ఉన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భారీ వర్షాలు అనే పద్యంలో ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ తగు సూచనలు ఇస్తున్నారని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర జలాశయాలు సందర్శించిన ఈఎన్సి

**- వరద పరిస్థితిపై అధికారులతో సమీక్ష**

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మానువాడ వద్దగల శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా వరద నీరు వస్తున్నాడంటతో ఈఎంసి మధుసూదన్ రావు రాజరాజేశ్వర జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వేములవాడ ఆర్డీవో రాధా బాయ్, ఎస్సి సుమతీదేవి, డిఈ అంజయ్య, అడిషనల్ ఈఎన్సి సత్యనారాయణ,ఎంపీడీవో జయశీల, డిప్యూటీ తాసిల్దార్ భూపేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్లతో పరిశీలించారు. భారీ వర్షం సందర్భంగా లోతట్టు గ్రామాల ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలని కోరారు.

## వర్షాలనేపథ్యంలో పోలీస్ల భద్రత చర్యలు


**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు చందుర్తి మండ లంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృ తంగా ప్రవహిస్తున్నాయి. ఇట్టి పరిస్థితులను గురువారం రోజున చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, చందుర్తి ఎస్సై జె రమేష్తో కలిసి పరిశీలించి భద్రత చర్యలు చేపట్టారు దీనిలో భాగంగ మండలంలోని మల్యాల, మూడపల్లి, తిమ్మాపూర్, ఎన్గల్, గ్రామాలను సందర్శించారు. కల్వర్టులు, వాగులు వద్ద వరద ముప్పు ఉండటంతో బారికేడ్లు, తాడులు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. సిబ్బందిని నియమించి, పహారా సూచనలు ఇచ్చారు. గ్రామస్థులు జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాల్సిందిగా సూచించారు. మండలంలోని ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితిలో తప్ప ఎవరు కూడా బయటకు రాకూడదని చేపల వేటకు వెళ్ళవద్దని రైతులు వ్యవసాయ పొలాల వద్ద తడిసిన విద్యుత్ స్థంబాలు, స్టాటర్లను, ముట్టుకుంటే ప్రమాదం జరిగి ప్రాణాపాయం జరుగుతుంది కావున జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కవ్వంపల్లిని పరామర్శించిన నాయకులు

**సూర్య-మానకొండూర్**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు,మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా మున్నూరు కాపు సంఘం మానకొండూర్ మండల అధ్యక్షులు కడారి ప్రభాకర్,కరీంనగర్ వాల్మీకి నగర్ లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కొండపల్కల మాజీ ఉప సర్పంచ్ తోట రాజమౌళి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండి సంపత్,బొల్లం శ్రీనివాస్,గట్టు తిరుపతి ఉన్నారు.

# భారీ వర్షాలతో మునిగి "పోయిన పంటలు"

- "చెరువులను" తలపించిన "పంట పొలాలు"...
- రైల్వే ట్రాక్ పైకి నీరు... నిలిచిన రైలు...
- రైల్వే అధికారులతో కలిసి పునరుద్ధరణ చర్యలు చేపట్టిన ఎస్సై రాజు

**సూర్య రామడుగు**

ఎడతెరిపి లేకుండా గతరెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గురువారం కురిసిన భారీ వర్షానికి చొప్పదండి, కొడిమ్యాల, మల్యాల, బోయినపల్లి, రామడుగు, చొప్పదండి మండలా లలో భారీ వర్షం కురిసింది. భారీ వర్షాలతో నియోజకవర్గంలోని చిన్న చిన్న కుంటలు చెరువులలోకి భారీగా వర్షం నీరు చేరడంతో నిండుకుండల నిండిపోయాయి. దీంతో కుంటలు చెరువుల నుండి నీరు మత్తడి దుంకుతున్నాయి. రామడుగు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్కు సమీపంలో ప్రధాన రహదారి వెంట ఉన్న కాలనీ లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. కొడిమ్యాల మండలం పోతారం రిజర్వాయర్ లోకి నీరు భారీగా చేయడంతో పూడూరు వాగులోకి భారీగా నీరు రావడంతో గంగాధర రామడుగు మండలాలలోని ఉన్న వాగు భారీగా వరద ప్రవహిస్తుంది. నియోజక వర్గంలోని చొప్పదండి కొడిమ్యాల మల్యాల



రామడుగు గంగాధర బోయినపల్లి మండలాల లోని పలు గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు భారీగా చేరింది. లోలెవెల్ వంతెనల పై నుండి పలు గ్రామాలలో వర్షపు నీరు ప్రవ హించడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. గోపాల్ రావు పేట కరీంనగర్ ప్రధాన రహదారిపై కిష్టాపూర్ స్టేజి వద్ద రోడ్డుపై నుండి వర్షపు నీరు ప్రవహించడంతో రోడ్డు కోతకు గురైంది. వెదిర శివారులో రైల్వే ట్రాక్ పైకి వర్షం నీరు చేరి పైనుండి ప్రవహించాయి. దీంతో నిజామాబాదు నుండి పెద్దపల్లికి వెళ్లే గూడ్స్ రైలు రైల్వే క్రాసింగ్ వద్ద ఆగిపోయింది. వెంటనే రామడుగు ఎస్ఐ కే రాజు రైల్వే ట్రాక్ వద్దకు వచ్చి పర్యవేక్షించి రైల్వే అధికారులతో చర్చించి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. గుండి గోపాలరావుపేట తిరుమలాపూర్ శ్రీరాములపల్లి వెదిర వెలిచాలతో పాటు పలు గ్రామాలలో పొలా లలోకి భారీగా వర్షం నీరు చేరడంతో పంట పొలాలు చెరువులను తలపించాయి. భారీగా వర్షం కురవడంతో భారీగా వరద నీరు పంట పొలాల ద్వారా ప్రవహించడంతో పొలాలలో గండ్లు పడి తీవ్ర స్థాయిలో రైతన్నల పొలాలలో నష్టం జరిగింది. రెండు రోజులలో కురిసిన భారీ వర్షాలకు కుంటలు చెరువులలోకి నీరు చేరినప్ప టికీ నష్టం మాత్రం తప్పలేదు.



# నర్మాలలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆపరేషన్ సక్సెస్

- వరదలో చిక్కుకున్న బాధితులు క్షేమం - బాధితులతో మాట్లాడిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- బాధితులను స్వయానా తన కారులో ఎక్కించుకొని ఆసుపత్రికి తరలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన విప్

**సూర్య గంభీరావుపేట**

నర్మాలలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆపరేషన్ సక్సెస్ అయింది. గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని క్షేమంగా తరలించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లి ఏడుగురు, అక్కడే చిక్కుకుపోగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున సహాయక చర్యలను





ముమ్మరం చేసి వారిని ఒడ్డుకు చేర్చారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఒడ్డుకు చేర్చిన బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధితులను స్వయానా వారి కారులో ఎక్కిం చుకొని ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

**- వాగులో గల్లంతైన నాగయ్య కుటుంబానికి పరామర్శ.**

వరదల్లో గల్లంతు అయ్యిన నాగయ్య కుటుంబా న్ని పరామర్శించి వరికి దైర్యం కల్పించారు. వారి కుటుంబనికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## భారీ వర్షాలకు అధికారుల అప్రమత్తం

**సూర్య గంగాధర**



గంగాధర మండలం లో గ్రామాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఉన్నతాధి కారుల ఆదేశాల ప్రకారం పలు ప్రాంతాలను పోలీస్ అధికారులు సీఐ విజయ్ కుమార్, ఎస్సై వంశీ, ఎంపీ డీఓ రాము కలసి నారాయణపూర్ రిజర్వాయర్ను పరిశీలించి, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండ, రక్షణ చర్యలు చేపట్టుటకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎలాంటి విపత్తునైన సమర్థంగా ఎదుర్కొ నుటకు గాను తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని క్రింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశారు. నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తీ స్థాయిలో నిండి ఉదృతంగా నీరు ప్రవహించి నచో గంగాధర నుండీ బూరుగుపల్లి వెళ్ళే రహదారి లక్ష్మీదేవి పల్లె వద్ద గల లోలెవల్ బ్రిడ్జి వద్ద తగు జాగ్రత్తలు తీసు కోవాలని అలాగే బ్రిడ్జి కింద గల అనవసరపు మొక్కలను జేసీబీ సహాయం తో తొలగించి నీటి ప్రవాహం సాఫీగా వెళ్ళటానికి పూర్తీ స్థాయిలో పనులను చేపట్టాలని పంచాయతీ కార్యదర్శినీ ఆదేశించినారు. బూరుగుపల్లి ఎస్సి కాలనీ లోతట్టు ప్రాంతాలలో పలు ఇండ్లలోకి నీరు వచ్చిందనే సమాచారం తో అట్టి ప్రాంతాలను పరిశీలించి లోతట్టు ప్రాంతాల వద్ద నిల్వ ఉన్న నీటిని మళ్ళించే చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని, పశు కాపరులు పశువులను వాగులు చెరువులకు తీసుక వెళ్ళవద్దని, అలాగే మత్స్య కారులు వేటకు వెళ్ల వద్దని, ఈత కొట్ట డానికి ఎవరు కూడా సాహసం చేయవద్దని అలాగే వరద కాల్వ పూర్తి స్థాయిలో నీటి ప్రవాహం కొనసాగుతున్నందున మండల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.

## అల్ఫోర్స్ బాలుర కళాశాలలో గణపతి హెూమం నిర్వహణ

**సూర్య కరీంనగర్**

గణపతి హెూమాన్ని చేసిన వారికి సకల శుభాలు జరుగుతాయని ముఖ్యం గా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి వారి సతీమణితో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర కళాశాలలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగం గా నేడు గణపతి హెూమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలకు అధిపతి అయినటువంటి ఆ గణనాధుని సేవలో తరించిన వారికి ఎటువంటి సందేహం లేకుండా విజయాలు సాధిస్తారని, గణనాధుని కొలిచిన వారికి అన్ని విధాలుగా శ్రేయస్కరమని వారు తెలుపుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. నిత్యం సమాజ శ్రేయస్సే



లక్ష్యంగా జపించాలని వారు సూచించారు. నవరాత్రి ఉత్సవాలను భాగంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను వేద బ్రాహ్మణుల మధ్య అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా నేడు గణపతి హెూమాన్ని చాలా సాంప్రదాయంగా నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారు చెప్పారు. వేడుకగా నిర్మించి నటువంటి కార్యక్రమంలో పూర్ణాహుతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగన్న మొత్తం గణేష్ మహారాజ్కి జైతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్స్ఫియర్ టెక్నాలజీస్ కంపెనీ పోస్టర్ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్**




కరీంనగర్లో యువ పారిశ్రామిక వేత్తలు మరియాల ఆశ్రిత్ స్థాపిం చిన నూతన స్టార్టప్ కంపెనీ "స్మార్ట్స్ఫియర్ టెక్నాలజీస్" పోస్టర్ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. స్మార్ట్ స్ఫియర్ టెక్నాలజీస్ ప్రధానంగా బీపీవో సర్వీసులు, డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు కృషి చేయనుంది. ఈ స్టార్టప్ ద్వారా స్థానికంగా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని కంపెనీ స్థాపకులు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "కరీంనగర్లో యువ విద్యార్థులు సాంకేతిక రంగంలోకి ప్రవేశించి స్టార్టప్లను స్థాపించడం ఎంతో సంతోషకరమ న్నారు. స్మార్ట్స్ఫియర్ టెక్నాలజీస్ అభివృద్ధి చెందుతూ మరింత మంది యువతకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ బాధ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు.

## ఘనంగా వినాయక చవితి

- కొలువుదీరిన గణనాథులు

**సూర్య - మానకొండూర్**



వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు పలు గ్రామాలలో, వాడల్లో విభిన్న రూపాల్లో వినాయకుడి విగ్రహాలు, ప్రతిమలు మండపాల్లో కొలువుదీ రాయి. లంబోదరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. విభిన్న రూపం లో కొలువుదీరిన గణనాధులు ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన మండపాలు ఆకట్టుకుంటున్నాయి. తొమ్మిది రోజుల పాటు సాగే గణపయ్య ఉత్సవాల్లో పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వివిధ రూపాల్లో కొలువు తీరిన గణనాథులు ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా భక్తులు విఘ్నే శ్వరుడి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

## సీఎం ఇంటిలో గణేష్ పూజలు జరిపిన కపర్తి శర్మ

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణానికి చెందిన పురోహితులు వేద పండితులు మండలేముల కపర్తి శర్మ లక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో



గణపతి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ పూజ కార్యక్రమం లో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొనగా వేద పండితులు దేవి శర్మ కిరణ్ శర్మ సాయి శర్మ నరసింహ శర్మ పాల్గొన్నారు గత ఏడాది సైతం ముఖ్యమంత్రి నివాసంలో వినాయక చవితి పూజలు జరిపిన కపర్తి శర్మ గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంలో జరిగిన పలు పూజల్లో పాల్గొనడం గమనార్హం

## కొలువుదీరిన గణనాథులు

**సూర్య, వీణవంక**


వినాయకుడి పుట్టిన రోజు పర్వదినాన్ని పురస్కరించుకొని వినాయక చవితి పండుగ సందర్భం గా భక్తులు బుధ వారం వీణవంక



మండల కేంద్రంలో పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను నెలకొల్పగా వినాయక విగ్రహాలన్ని కొలువు తీరాయి. బుధవారం మండల కేంద్రంలోని అన్ని ప్రాంతాల్లో గ్రామ గ్రామాన భక్త సమాజాల వారు వినాయక విగ్ర హాలను నెలకొ ల్పారు. బుధవారం నుండి వినాయక విగ్రహానికి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. పలు వినాయక విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. భక్తులు గణేష్ విగ్రహాలను సందర్శించి భక్తి భావంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాలలోని భక్త సమాజాల భక్తులు వినాయక మండపాల వద్ద జరిగే పూజలకు హాజరై గణేశుని దీవెనలు పొందుతున్నారు.

# వాడవాడలా కొలువైన గణనాథుడు..

- ఘనంగా వినాయక చవితి వేడుకలు - తొలి, రెండవ రోజు అంబరాన్నంటిన సంబురాలు
- అట్టహాసంగా మొదలైన గణేశ్ నవరాత్రులు - ప్రత్యేక పూజలతో హోరెత్తుతున్న వీధులు



సూర్య మెట్‌పల్లి:- వినాయక చవితి వేడుకలు డివిజన్ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వాడవాడలా ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో బుధవారం గణేశు డు కొలువుదీరగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు ఈసారి పెద్ద సంఖ్యలో మట్టి గణపతి విగ్రహాలకే ప్రాధాన్య మివ్వగా, పలు చోట్ల వినూత్న రూపాల్లో ప్రతిమలను ప్రతిష్ఠించారు. కాలనీలు, ఆలయాల్లో అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాలు ఎంతో ఆకర్షణీ యంగా ఉన్నాయి. మండపాలను తీర్చిదిద్దడంలో ఉత్సవ కమిటీలు పోటీపడ్డాయి. తొలి, రెండవ రోజు భక్తులు విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, ఉండ్రాళ్లు, పులిహోరా, పాయసం నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు.పట్టణంలోని లక్ష్మి నృసింహస్వామి దేవాలయం, శ్రీ శక్తి ఆలయం, ఓంకారేశ్వర ఆలయం, ఖాదీ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గంగాపుత్ర సంఘం, బంటుపేట యువసేన, వినాయక నగర్ సొసైటీ, ఇంద్ర సేన, రాజీవ్ సేన, యంగ్ మెన్ సొసైటి, ఇండియన్ టైగర్స్ యూత్, మున్నూరు కాపు రైతు మిత్ర సంఘం, గోల్ హనుమాన్ యూత్ లతో పాటు సుమారు మూడు వందల మండపాలలో వినాయకుణ్ణి నిర్వాహకులు ప్రతిష్టించారు.



# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గోదావరి నది భారీగా ప్రవహిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి..
- అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలి..
- ఆస్తి ప్రాణనష్టం జరగకుండా చర్యలు వేగంగా చేపట్టాలి..
- ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుంది..
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



సూర్య ధర్మపురి: జగిత్యాల జిల్లాలో నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అధికారులు ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సత్వ రమే స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా గురువారం ధర్మపురి గోదావరి నది, ధర్మపురి మండ లం నేరెళ్లలో లో లెవెల్ బ్రిడ్జి ని మంత్రి అడ్లూరి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ముందు జాగ్రత్తగా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎస్ఆర్ఎస్పి నుండి 39 గేట్లు నుండి. నీటిని గోదావరి నదిలోకి వదిలారని పేర్కొన్నారు. కడెం ప్రాజెక్టు నుండి 6 గేట్ల ద్వారా గోదావరి నదిలోకి నీటిని వదిలారని, గోదావరి నది భారీగా నీటి ప్రవా హం వస్తున్న ందున గోదావరి నది తీర ప్రాంతాలలో లోతం టూ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండా లనీ సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్ఆర్ఎస్పి, కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరిలోకి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో తో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించా మని తెలిపారు.. గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారు లకు సూచించారు. ప్రజలు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, పోలీ సులు అందుబాటులో ఉంటారని, అధికారులకు కూడా తీర ప్రాంత ప్రజలు సహకరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొ న్నారు. ఎక్కడ ఏ అవసరం వచ్చినా అధికారు లను తమను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివా రావు, తహసిల్దార్ శ్రీనివాస్, డిటి సుమన్, ఎంపీడీవో, ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నీట మునిగిన పంట పొలాలు

- వరద ప్రవాహాన్ని పరిశీలించిన తహశీల్దార్, సిఐ - రేపు కరీంనగర్ డ్యాం గేట్లు తెరిచే అవకాశం

2 సూర్య - మానకొండూర్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగి, వరద నీటితో పాటు ఇసుక మేటలు వేసి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గురువారం మానకొండూర్ తహశీల్దార్ విజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ మండలంలోని వరద ప్రవాహాలను, కల్వర్టులను పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయించారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తప్పనిసరి అయితేనే ఇంట్లో నుండి బయటకు రావాలని వారు మండల ప్రజలకు తెలియజేశారు.

**రేపు కరీంనగర్ డ్యాం గేట్లు తెరిచే అవకాశం: - తహశీల్దార్ విజయ్ కుమార్**

కరీంనగర్ లోయర్ మానేరు డ్యాంలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో లోతట్టు ప్రాంతా లు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మిడ్ మానేరు నుంచి వరద లోయర్ మానేరు డ్యాంలోకి వస్తుందని, రేపు 10 గంటల వరకు స్పిల్ వే వరద గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉందని తెలిపారు.నది దిగువన గుండా పరిసర ప్రాంత ాలు అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టే వారు, రైతులు సామాన్య జనం మానేరు నది దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. మానకొం డూర్,అన్నారం, లలితపూర్, పోచంపల్లి, లింగ ాపూర్, వెల్ది, ఈదుల్లగట్టెపల్లి, గ్రామాలలో ఉన్న



కల్వర్టు పై నుంచి భారీ వర్షాల వల్ల వరద నీరు రోడ్డుపైకి వచ్చి,రాకపోకలకు అంతరాయం కలిగింది. తక్కువ ఎత్తులో కల్వర్టుల నిర్మించడం వల్ల నీటి ప్రవాహం కల్వర్టులో నుండి వెళ్లక పోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహా నాల రాకపోకలకు కష్టమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టులు ఉన్న స్థానాల్లో బ్రిడ్జిలు నిర్మిస్తే నీరు రోడ్డుపైకి రాకుండా వాహనదారులతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని వారు కోరుతున్నారు.

# 80 శాతం విద్యార్థుల హాజరు తప్పనిసరి

- ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల తనిఖీలు పెంచాలి
- ముఖ గుర్తింపు హాజరును సెలవులతో అనుసంధానించాలి
- విద్యాశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




సూర్య కరీంనగర్ ప్రతినిధి ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల లో విద్యార్థుల హాజరు శాతం 80 శాతం దాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రిన్సిపాళ్ల తో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యాశాఖపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా అన్ని మండలాల వారిగా విద్యార్థులు, ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరును సమీక్షించారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు 80% దాటాలని, ఆదిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షం వంటి కారణాలవల్ల కాస్త ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పాఠశాలకు అనుమతించాలని సూచించారు. ఏ పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు ఎక్కువగా ఉంటే అక్కడ విద్యార్థుల హాజరు కూడా ఎక్కువ శాతం ఉంటుం దని అన్నారు. అందువల్ల ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు హాజరు తప్పని సరి అని అన్నారు. వారి సెలవులను ఎఫ్ ఆర్ ఎస్ ఆప్ తో లింక్ చేయా లని విద్యాధికారులను ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరును రివ్యూ చేయాలని తెలిపారు. మండల విద్యాధికారులు ప్రాథమిక పాఠశాలలను తరచుగా తనిఖీ చేయాలని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు తమ పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించాలని ఆదేశిం చారు. 70 శాతానికి తక్కువ కాకుండా క్షేత్రస్థాయి సందర్శనలు ఉండాలని ఆదేశిం చారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలకు గణిత సామర్థ్యాల స్థాయిని పెంచాలని అన్నారు. మోడల్ స్కూల్లో ప్రగతిని పర్యవేక్షించేందుకు నోడల్ ఆఫీసర్ ను నియమించాలని డిఈఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధి కారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జి సి డి ఓ కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అలర్టుగా ఉండాలి

- ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి
- ప్రజా రక్షణే ధ్యేయంగా పని చేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
- జిల్లాలో పలు ప్రాంతాల పరిశీలన



సూర్య జగిత్యాల ప్రతినిధి జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అలెర్ట్ గా ఉండాలని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ధర్మపురి గోదావరి నది తీరాన్ని పర్యటించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీ కలిసి ధర్మపురి గోదావరి నది పరిసరాలు, రాయపట్నం బ్రిడ్జి, నేరెళ్ల లో లెవెల్ వంతెన, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, అలాగే రాయికల్ మండలంలోని రామోజీపేట, మైతాపూర్, ఇటిక్యాల లో లెవెల్ వంతెనలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. అధికారులతో మాట్లాడిన కలెక్టర్ వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలంతా ఇలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ మండల తహసిల్దార్లు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నర్మాల వాగులో రైతు నాగయ్య గల్లంతు...

**- ఎగువ మానేరుకు పోటెత్తిన భారీ వరద నీరు.. - బర్రెలు మేపడానికి వెళ్లి వాగులో చిక్కుకున్న 5 గురు రైతులు**

**- 24గంటలుగా రేస్క్యు చర్యలు - డ్రోన్ ద్వారా ఆహారం అందజేత**

**- దగ్గరుండి సహాయ చర్యలు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ.. ఎస్పీ మహేష్ బిగితే..**

సూర్య, గంభీరావుపేట

నర్మాల ఎగువ మానేరుకు భారీగా వరద నీరు పోటెత్తింది. ఎగువన కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో పాల్వంచ వాగు ద్వారా కనివిని ఎరుగని రీతిలో వరద నీరు ఎగువ మానేరులోకి వచ్చి చేరుతుంది.దీంతో నర్మాల క్యాంపు కు చెందిన పంపుకాడి నాగయ్య (45) అనే రైతు బుధవారం బర్రెలను మేపడానికి వాగు అవతలి వైపు వెళ్ళాడు. ఇటువైపు రోడ్డు దాటుతుండగా వరద ప్రవాహం పెరిగి వాగులో గల్లంతయ్యాడు. మరో ఐదుగురు రైతులు జంగం స్వామి, ధ్యాన బోయిన స్వామి, పిట్ల నర్సింలు,



పిట్ల స్వామి, పిట్ల మహేష్ లు కూడా బర్రెలు మేపడానికి వెళ్లి వాగులో చిక్కుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రెవెన్యూ సిబ్బంది గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## - డ్రోన్ ద్వారా ఆహారం

వాగులో చిక్కుకున్న 5గురు రైతులకు డ్రోన్ సహాయంతో బుధవారం ఆహారం, బిస్కెట్లు, వాటర్ బాటిల్లు పంపించారు. ధైర్యంగా ఉండాలని, సురక్షితంగా బయటకి తీసుకొస్తామని వాగులో చిక్కుకున్న రైతులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఫోనులో మాట్లాడారు.

### ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద చిక్కుకున్న వారిని రక్షణకు సహాయక చర్యలు..

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బి గితే**

గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని రక్షించేందుకు అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పి మహేష్ బి



గితే తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు ఐదుగురు వెళ్లారు. ఇవతలి వైపు వచ్చేందుకు ప్రయత్నిస్తూ వారిలో ఒకరు గల్లంతు కాగా, మిగతా నలుగురు అక్కడే చిక్కుకుపోయారు. దీంతో కలెక్టర్ ఎస్పీ వెంటనే హుటాహుటిన ప్రాజెక్ట్ వద్దకు చేరుకొని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఎస్డీఆర్ఎఫ్ ,ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు ఘటనాస్థలకి చేరుకొని చిక్కుకున్న వారికి ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# వరద నీటిలో చిక్కుకున్న రైతులు క్షేమం

**- రెండు హెలికాప్టర్ల ద్వారా ఐదుగురిని సురక్షిత ప్రాంతానికి తరలించిన ఆర్మీ అధికారులు**

**- ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

సూర్య, గంభీరావుపేట



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని క్షేమంగా తరలించినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పి మహేష్ బి గితే తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లి ఏడుగురు, అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు. హాకీంపేటలోనే సైనిక హెలికాప్టర్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గురువారం మధ్యాహ్నం చేరుకొని ఐదుగురిని క్షేమంగా గమ్యం చేర్చారు. ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా అధికార యంత్రాంగం దగ్గరుండి పర్యవేక్షించారు.

# వినాయకుడు, కోలాహలంలో భక్తులు

సూర్య, ఎండపల్లి



మండల వ్యాప్తంగా భక్తుల కోలాహలం మధ్య వినాయక చవితి ఉత్సవాలు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల వినాయకుని విగ్రహాలు కొలువు దీరగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.భక్తుల కోలాహలం,వేదపండితుల మంత్రోచ్ఛరణలు,భజన సంకీర్తనల నడుమ మండల వ్యాప్తంగా గణనాథుడు పూజ లాందుకుంటున్నాడు.పాత గూడూరు గ్రామంలో చొప్పదండి విజయ్ అధ్వర్యంలో వినాయకునికి యువత ప్రత్యేక పూజలు చేశారు.పల్లెల్లో, వాడల్లో పలు ఆకృతుల్లో కొలువుదీరిన వినాయకునికి భక్తులు కుడుములు, ఉండ్రాళ్ళు, లడ్డూలు, పండ్లు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. చక్కటి సెట్టింగ్ గులతో ఏర్పాటు చేసిన లంబోదరుని మండపాలు భక్తులను కనువిందు చేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పిల్లలు పలు చోట్ల చిన్న చిన్న మట్టి విగ్ర హాలు, దర్శనమిస్తున్నాయి.

# భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

సూర్య, జగిత్యాల



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్త కుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంతో పాటు అనంతారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట్యా నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుందనీ నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి ప్రవాహాన్ని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసుల కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ ఐ నరేష్ రెడ్డి**

సూర్య, చొప్పదండి




రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చొప్పదండి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు. భారీ వర్షాలకు మండలంలోని ఆర్నకొండ, రాగంపేట్ గ్రామాల మధ్య పందివాగు ఉధృతి పెరిగి రోడ్డు పైనుండి ప్రవహిస్తోంది.గురువారం ఎస్ ఐ నరేష్ రెడ్డి పంది వాగును సందర్శించి పోలీసుల ఆధ్వర్యంలో ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించారు.అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ఎస్ ఐ సూచించారు.

# జలదిగ్బంధంలో మూటపల్లి గ్రామం

**- తెగిన కల్వర్టులు..నిలిచిన రాకపోకలు**


సూర్య,రాయికల్



రాయికల్ మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మూటపల్లి గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది.గ్రామానికి మూడు వైపులా వంతెనలు ఉధృతంగా ప్రవహి ంచడంతో పాటు కొత్తపేట గ్రామం వైపు వెళ్లే దారిలో గల తాళ్ల ఒర్రె,ఇటిక్యాల వైపు వెళ్లే దారిలో గల కండెం ఒర్రె కల్వర్టులు తెగిపోవడంతో ఎటు వెళ్లలేని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గ్రామం నుండి రామాజీపేట మీదుగా వెళ్లే దారిలో కల్వర్టు పై నుండి వరద భారీగా ప్రవహించడంతో గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే గ్రామం నుండి ఎలా వెళ్లేదనీ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనే గ్రామానికి ఇరువైపులా ఉన్న కల్వర్టులు వరదల వల్ల కొట్టుకపోవటంతో పలుమార్లు అధికారులు దృష్టికి నాయకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతోనే గ్రామస్తులు జలదిగ్బం ధంలో ఇరుక్కోవలసిన పరిస్థితి నెలకొందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి అన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రభుత్వం ఆలోచిం చి తమ గ్రామానికి రాకపోకలు సజావుగా సాగేలా తక్షణ చర్యలు చేపట్టాలని,ఎత్తైన కల్వర్టులు నిర్మించాలని గ్రామస్తులు,నాయకులు కోరారు.

# మండపాల్లో కొలువుదీరిన గణనాథులు

సూర్య, జగిత్యాల ప్రతినిధి



గణపతి పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో సుమారు 400 వరకు మండపాలలో గణనాథులు కొలువుదీరారు. సాయిబాబా గుడి సమీపంలోని గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో భారీ గణపతిని ఏర్పాటు చేయగా వాణి నగర్ ధర్మశాల వద్ద 40 అడుగుల వినాయకుణ్ణి ప్రతిష్టించారు. వివిధ రకాల ఆకృతుల్లో భక్తులను ఆకర్షించే విధంగా ఈ సారి గణపయ్యలను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. అయితే రెండు రోజులుగా భారీ వర్షాల కారణంగా ఆయా మండపాల అలంకరణ ఇంకా కొనసాగుతుంది. వర్షాలు తగ్గుముఖం పడితే ఆకర్షనీయమైన వినాయకులను భక్తులు దర్శించుకునే వీలుంది.

# గోదావరి ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే

సూర్య, మల్లాపూర్



మండలంలోని వాల్గొండా గ్రామ గోదావరి నది ప్రవాహ ఉధృతిని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రజల భద్రత దృష్ట్యా పలు సూచనలు చేసారు. లోతట్టు ప్రాంత కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించి రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇక్కడ మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండండి

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్**

సూర్య, కొత్తపల్లి



భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ప్రజలు ఎల్లప్పుడూ పాటించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, పొంగి పొర్లే ప్రమాదం ఉన్నది అని అలాగే ఈదురు గాలుల వలన చెట్లు కరెంటు స్తంభాలు లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.భారీ వానలు, వరదల నేపథ్యంలో ప్రజలు బయటకు వెళ్లకుండా స్వీయ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు టెర్మినల్ బెనిఫిట్స్ కోసం దరఖాస్తు చేసుకోండి

## - అధికార ప్రతినిధి బి.సుదర్శనం



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో వివిధ గనులు, విభాగాల్లో విధులు నిర్వహించి మెడికల్ ఇన్వాలిడేషన్, డిస్మిస్, పదవీ విరమణ, మృతి చెందిన దిగువ తెలుపబడిన ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులు/ వారి కుటుంబ సభ్యులు ఇంతవరకు తమ టెర్మినల్ బెనిఫిట్స్ (సీఎం పిఎఫ్, గ్రాట్యుటీ మొదలగు ప్రయోజనాల) కోసం దరఖాస్తు చేసుకోలేదని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అడ్రియాల లాంగ్ వాల్ గనికి చెందిన బానోత్ రమేష్, జనరల్ అసిస్టెంట్, మెరుగు రమేష్, బదిలీ వర్కర్, సల్లూరి స్వామి, బదిలీ వర్కర్, బోగినె రాయమల్లు, జనరల్ అసిస్టెంట్, ఎం.డి. సమీర్, జెఎంఇటి, శనిగరం వెంకటేష్ బదిలీ వర్కర్, మూకం సతీష్, బదిలీ వర్కర్, ఏలువుల కుమారస్వామి, బదిలీ వర్కర్, కంది సంపత్ రెడ్డి, జనరల్ అసిస్టెంట్, టేకుమల్ల మహేందర్ జనరల్ అసిస్టెంట్, టీ.శివకుమార్ జనరల్ అసిస్టెంట్, పాక వేణుగోపాల్ జనరల్ అసిస్టెంట్, కన్నూరి కృష్ణ జనరల్ అసిస్టెంట్, పెద్దపల్లి విష్ణువర్ధన్, బదిలీ వర్కర్, బోయిన నాగ మల్లేష్ జనరల్ అసిస్టెంట్, బూడిది సతీష్, జనరల్ అసిస్టెంట్, వైదియాల శివకుమార్ బదిలీ వర్కర్, దుర్గం రాకేష్ బదిలీ వర్కర్, తాటికొండ అశోక్ బాబు జనరల్ అసిస్టెంట్, గొబ్బిళ్ళ పట్ రత్న కుమార్, ఫిట్టర్, అపరాధి ప్రశాంత్ కుమార్ జే యం ఈ టి, నైతం చంద్రయ్య జనరల్ అసిస్టెంట్, ముత్యం వెంకటేష్ బదిలీ వర్కర్, సిహెచ్.యుఆర్. నాగేశ్వర కుమార్, షార్ట్ ఫైర్ కం సర్దార్, రొడ్డ కిష్టయ్య జనరల్ అసిస్టెంట్, కె.శరత్ ప్రభు రాజు, ఎలక్ట్రీషన్, మొగులూరి పవన్ బదిలీ వర్కర్, ఎట్టి శ్రీరాములు, జనరల్ అసిస్టెంట్, దసరం శ్రీను జనరల్ అసిస్టెంట్, నరమళ్ళ సదానందం జనరల్ అసిస్టెంట్, జంజర్ల లక్ష్మణ్ బదిలీ వర్కర్, సుంచు శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్, పూనెం ప్రమోద్ జనరల్ అసిస్టెంట్, చొప్పరి సదానందం జనరల్ అసిస్టెంట్, పిట్ట శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్, ఇరుకొండ శ్రీధర్ బదిలీ వర్కర్, సంధ్య అవినాష్ షాట్ ఫైర్, మోతే భూమయ్య జనరల్ అసిస్టెంట్, సామల భరత్ జనరల్ అసిస్టెంట్, గండు శోభన్ బాబు ఓవర్ మెన్, బక్క రాకేష్ ఫిట్టర్, సిహెచ్. శ్రావణ్ కుమార్ అసిస్టెంట్ ఫోర్ మెన్, ఎల్లబోయిన శ్రీనివాస్ సపోర్ట్ మెన్, దొమ్మటి శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్, ఎర్ర శేషాద్రి బట్ బదిలీ వర్కర్, ఎస్. నరసింహామూర్తి జనరల్ అసిస్టెంట్, జిడికె -10వ గని నుండి నకిలి రాజయ్య జనరల్ అసిస్టెంట్, సుంకరి రాజయ్య జనరల్ అసిస్టెంట్, దంక రాకేష్ జనరల్ అసిస్టెంట్, ఓసీపీ-1 ఉపరితల గని నుండి గుడిసెల ప్రేమ్ సాగర్ జనరల్ అసిస్టెంట్, దోలి బలరాం జనరల్ అసిస్టెంట్, దుర్గం రమేష్ జనరల్ అసిస్టెంట్, సివిల్ విభాగం నుంచి కూసూరి సుధాకర్ గౌడ్ సూపర్వైజర్, సెక్యూరిటీ విభాగం నుంచి ఎన్. నరేష్ కుమార్ సెక్యూరిటీ గార్డ్, ధనరాజ్ లోద్ సీనియర్ సెక్యూరిటీ గార్డ్ లు ఉన్నారని వీరందరూ తమ టెర్మినల్ బెనిఫిట్స్ (సీఎంపిఎఫ్, గ్రాట్యుటీ మొదలగు ప్రయోజనాలు) కోసం వారి గనుల సంక్షేమ అధికారులను సెప్టెంబర్ 15వ తారీకు లోపు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కంపెనీ నియమ నిబంధనల ప్రకారం వారికి రావలసిన ప్రయోజనాలను పొందాలని కోరారు.

# ప్రెస్ క్లబ్‌లో పూజలందుకుంటున్న మట్టి గణపతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నిత్యం వార్తల కవరేజీలో బిజీగా ఉంటూనే పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు జగిత్యాల జర్నలిస్టులు. గణపతి పండుగ సందర్భంగా టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు సూచన మేరకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో మట్టి గణపతి ని ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తున్నారు. జర్నలిస్టుల కుటుంబాలు పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. రసాయనాలు, ఆకర్షణీయమైన రంగులతో తయారు చేసిన గణపతుల వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, మట్టి గణపతులనే పూజించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న ప్రచారానికి తమ వంతు బాధ్యతగా మట్టి గణపతిని పూజిస్తున్న జగిత్యాల జర్నలిస్టును పర్యావరణ ప్రేమికులు అభినందిస్తున్నారు.

# భువనేశ్వర్‌లో బొగ్గు రవాణా పై సింగరేణి ఈడీ చర్చలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



భువనేశ్వర్‌లో సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్(ఐఆర్ టిఎస్) బొగ్గు రవాణా పై ఎమ్ఆర్ లిమిటెడ్ (అంగుల్-సికింద రైల్వే లిమిటెడ్) మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సమంత్రాయ్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నైని బొగ్గు గని నుండి 40 కి.మీ దూరంలో ఉన్న పర్జంగ్ రైల్వే గూడ్స్ షెడ్ ద్వారా బొగ్గు రవాణా పై చర్చలు జరిగాయి. నైని గని నుండి పర్జంగ్ సైడింగ్ వరకు ప్రత్యేక బొగ్గు రహదారి కారిడార్ ఉండటం వల్ల నిరంతర బొగ్గు ట్రక్ రవాణా సౌకర్యం లభిస్తుందని తెలిపారు.పర్జంగ్ సైడింగ్ లో రోజుకు 4-5 రైళ్లు (రేక్స్) లోడ్ చేసే సామర్థ్యం ఉందని, ఆ రైళ్ల ద్వారా బొగ్గును పరదీప్ పోర్ట్ కు తరలించి అక్కడి నుంచి తమిళనాడు జెన్ కో లోని నార్త్ చెన్నై టిపిపి %0% ఉడంగుడి టిపిపి లకు రైల్-సీ-రైల్ మార్గం ద్వారా రవాణా చేయవచ్చని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్ఆర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పర్జంగ్ మాట్లాడుతూ సైడింగ్‌ను సింగరేణి బొగ్గు లోడింగ్ కోసం అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు.

# గణపయ్యకు క్షీరాభిషేకం

**సూర్య, మెట్‌పల్లి:-**



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్యులు పట్టణంలోని వాసవి గార్డెన్ లో ప్రతిష్ఠించిన వెండి వినాయక విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. అంతకుముందు వెండి వినాయకుణ్ణి భాజా భజంత్రీలతో పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్, యువజన సంఘం అధ్యక్షుడు చకినం కేదార్, కార్యదర్శి ఎల్మి రవి, కోశాధికారి దొంతుల లక్ష్మి నారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, చిట్టిమల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జగిత్యాల టు ధర్మపురి రాకపోకలు బంద్

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ధర్మపురి క్షేత్రం నుంచి జిల్లా కేంద్రమైన జగిత్యాలకు గురువారం ఉదయం 11 గంటల ప్రాంతం నుండి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. 63 జాతీయ రహదారి ఆకుసాయి పల్లె, నేరెళ్ల గ్రామం మధ్య రహదారిపై లో లెవెల్ బ్రిడ్జి వాగు ప్రవాహంతో మునిగిపోయి వాహనాల రాకపోకలు. నిలిచిపోయాయి. సిఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ సిబ్బందితో జాతీయ రహదారి పై రాకపోకలు నియంత్రణకు బారికేడ్లు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాలుకు గాయం

## - పరామర్శించిన ప్రముఖులు

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన ఇంట్లోని మెట్లు దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు అదుపు తప్పడంతో ఎడమ కాలుకు హెయిర్ లైన్ ఫ్యాక్చర్ అయ్యింది. గురువారం ఉదయం హౌసింగ్ బోర్డ్‌లోని తన నివాసంలో ప్రమాదం చోటు చేసుకోగా వెంటనే ఆయన చికిత్స చేయించుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని అదనపు కలెక్టర్ బీఎస్ లత,జిల్లా మండల స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు, స్థానిక నాయకులు ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పరామర్శించారు.

# మూలవాగుకు జలకళ..

## - పోలీస్, మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తం

## - ముందస్తు పకడ్బందీ ఏర్పాట్లు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మూలవాగు రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వరద ఉధృతి పెరిగి జలకళ సంతరించుకుంది. నిమ్మపల్లి రిజర్వాయర్ నిండు కుండలా మారి మత్తడి దూకడం, నక్క వాగు లో వరద ఉధృతి పెరగడంతో వేములవాడలోని మూలవాగు నిండు కుండలా మారింది. వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉండడంతో, మూలవాగుకు నీటి తాకిడి పెరిగి పట్టణంలోని బుడగ జంగాల కాలనీ, నవురాల కాలనీ వంటి పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉండడంతో పోలీస్, మున్సిపల్ అధికారులు అప్రమత్తమ య్యారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలను సందర్శించి అత్యవసర సమ యాల్లో అండగా ఉంటామని అక్కడి ప్రజలకు భరోసా కల్పించి, బాధితుల్లో ధైర్యం నింపారు. వరద ఉధృతి అధికమైతే నిర్వాసితులను సురక్షిత ప్రాంతా లకు తరలించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామనీ, ప్రజలెవరూ ఆందో ళన చెందవలసిన అవసరం లేదని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొ నేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఎలాంటి సంక్షోభం తలెత్తినా రక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ముందస్తు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# 108 వాహనం ఆకస్మిక తనిఖీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల 108 వాహనాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, కరీంనగర్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అందులో పరికరాల పని తీరును పరీక్షించి అత్యవసర మెడిసిన్స్ యొక్క అందుబాటును పరిశీలించి సిబ్బంది ఈఎంటిఎస్ ఐలవేణి కుమారస్వామి, బక్కతట్ల ఐలయ్య, పైలెట్స్ సొలుగూరి శ్రీధర్, చిలుముల దేవయ్య ల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగే ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 108 కి కాల్ చేసి అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# పరిశుభ్రత పై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బేతిగల్ గ్రామంలో ఎంపిడివో శ్రీధర్ గత వారం రోజుల నుండి జరుగుతున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శివకోటి, మిషన్ భగీరథ ఏఈలు, ఏఎన్ఎం, ఆశాలు, కారోబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల కుటుంబాలకి ఆర్థిక సాయం

**సూర్య, వీణవంక**



ఇటీవల కాలంలో వీణవంక మండల కేంద్రానికి చెందిన అక్కినపల్లి లక్ష్మణ్ అనారోగ్య కారణంతో మరణించారు. తనతో చదువుకున్న వీణవంక జెడ్పీహెచ్ఎస్ 10 తరగతి 2008-09 సంవత్సరం చదివిన మిత్రులు లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మణ్ భార్యకు రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ళ సాగర్ తల్లి పూరెళ్ళ రమ ఇటీవల మృతి చెందగా స్నేహితులు సాగర్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయంగా క్వింటాల్ బియ్యం, 5 కిలోల నూనె క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, కుమార స్వామి, సాగర్, అభిషేక్, రాకేష్ కుమార స్వామి, అజయ్, తిరుపతి, శేఖర్, కృష్ణ, శివ, సాగర్, శ్రీనివాస్, రాజేందర్, అజయ్, రాకేష్, గోపి, సత్యపాల్, వెంకటేష్, రాజు, అజయ్, యాసిన్, సురేష్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**- వాడవాడలా కొలువుదీరిన గణనాథులు - ప్రత్యేక పూజలు అందుకుంటున్న గణేశులు**

**- విద్యుత్ దీప అలంకరణతో మండపాలు - భక్తి పాటలతో ఆధ్యాత్మిక శోభ**

**సూర్య, వేములవాడ**

వినాయక చవితి వేడుకలు వేములవాడ పట్టణంతోపాటు పలు గ్రామాల్లో ప్రజలు భక్తులు ఘనంగా జరిపారు. వాడవాడలా ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో బుధవారం గణేశుడు కొలువుదీరగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు ఈసారి పెద్ద సంఖ్యలో మట్టి గణపతి విగ్రహాలకే ప్రాధాన్యమివ్వగా, పలు చోట్ల వినూత్న రూపాల్లో ప్రతిమలను ప్రతిష్ఠించారు. కాలనీలు, ఆలయాల్లో అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాలు ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయి. మండపాలను తీర్చిదిద్దడంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోటీపడ్డారు. తొలిరోజు భక్తులు విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, ఉండ్రాళ్లు,



పులిహోర, పాయసం నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వాడవాడలా వినాయక మండపాల వద్ద భక్తులు ఏర్పాటుచేసిన



భక్తి పాటలతో పట్టణమంతా ఆధ్యాత్మిక సంబరాన్ని సంతరించుకుంది.

## సారంగాపూర్ మండలంలో జోరువాన

**- తెగిన బతుకమ్మ కుంట మత్తడి**

**- ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండల వ్యాప్తంగా రాత్రి నుండి జోరు వాన కురిసింది. మండలంలో 169.2 ఎం ఎం ల వర్షం కురిసినట్లు అధికారులు పేర్కొన్నారు. మండలంలోని రేచపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గల కాలనీలో ఇండ్లలోకి నీరు చేయడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అలాగే మేడారం తండకు పోయే దారిలో వర్షపు నీరు రహదారిపై ప్రవహిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సారంగాపూర్ మండల కేంద్రంలోని బతుకమ్మ కుంట మత్తడి తెగడంతో, మండల అధికారులు పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. అలాగే మండల కేంద్రంలోని సూరవ్వ ఇల్లు కులడంతో అధికారులు స్థానిక తహసిల్దార్ వహీరుద్దీన్, ఎంపీడీవో గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యవసర వస్తువులను అందించారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలోనికి సైతం భారీగా వర్షం నీరు రావడంతో నీటిని బయటకు పంపించేందుకు గ్రామస్తులు కృషి చేశారు. జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షురాలు దావా వసంత సూరవ్వ కుటుంబాన్ని పరామర్శించారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని తహశీల్దార్ వహీదుద్దీన్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ను తిరుగుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ వహీదుద్దీన్, ఎంపీడీవో చౌదరపు గంగాధర్, స్థానిక ఎస్సై గీత పేర్కొన్నారు.

## అవసరమేరకు రైతులకు యూరియా అందజేత

**- ఏ వో ఉమాపతి**

**సూర్య, ఎలిగేడు**




గ్రామాల్లోని రైతులందరికీ అవసరాన్ని బట్టి యూరియాను అందజేయబడు తుందని ఏవో ఉమాపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలిగేడు మండలంలో గత వానాకాలంతో పోలిస్తే ఈ ఏడాది 254 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అదనంగా పంపిణీ చేయడం జరిగినదన్నారు. 2024లో 913 మెట్రిక్ టన్నులు పంపిణీ చేస్తే, ఈ ఖరీఫ్ లో ఇప్పటివరకు 1167 మెట్రిక్ టన్నులను రైతులకు అందజేశామన్నారు. రైతులకు అవసరానికి అనుగుణంగా యూరియా తెప్పించడం జరుగుతుందని , రైతులు ఎవరు కూడా ఇళ్లల్లో స్టాక్ వేసుకొని ఇతర రైతులకు ఇబ్బంది చేయొద్దని కోరారు. గురువారం 245 మంది రైతులకు గ 680 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు.

## పేదలకు వరంగా మారిన మంత్రి

**- మంత్రి చొరవతో 3 లక్షల ఎల్ఓసి ఫండ్ రిలీజ్**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రములో ఒక నిరుపేద కుటుంబ వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి పొన్నం ప్రభాకర్ సిఫార్సు మేరకు 3 లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పొగాకుల రమేష్ కూతురు కడుపునొప్పితో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్లో రెండు లక్షల రూపాయలు ఖర్చుచేసిన నయం కాలేదు. పూర్తి వైద్య చికిత్స కోసం 4 లక్షల వరకు ఖర్చు ఐతాయని, ఆర్థిక స్తోమత లేక ఖర్చు భరించలేని బాధిత కుటుంబం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను కలువగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కి సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి మూడు లక్షల ఎల్ఓసి లెటర్ ను ఇప్పించారు. పన్యాల అమృతవ్వకు రు. 25,000, వేల్పుల శ్రీనివాస్ కు 36,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి కి స్థానిక కాంగ్రెస్ నాయకులకు పొగాకుల రమేష్ బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన కాంగ్రెస్ మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు గీకురు రవీందర్, చిట్టుమల్ల రవీందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ కనకయ్య, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బుర్ర శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, కవ్వంపల్లి సంజీవ్ కుమార్, గడ్డం చందు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో 27.8 మి.మీ. వర్షపాతం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలో బుధ, గురువారాల్లో కురిసిన వర్షానికి 27.8 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య తెలిపారు. కాగా మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో తాండ్ర సరోజన ఇల్లు పాక్షికంగా దెబ్బతినగా ఎంపిడివో సునీత, ఎంపీఓ సతీష్ రావులు పరిశీలించారు.

## పెళ్లి కావడం లేదని యువకుని ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన వేల్పుగొండ పవన్ (29) అనే యువకుడు పెళ్లి కావడం లేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పవన్ కు పెళ్లి కావడం లేదని బాధపడేవాడని, మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడిన యువత

**- ప్రణిధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం,నవాబుపేట ప్రణిధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామ యువకులు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తు న్నారు. గురువారం నవాబుపేట గ్రామా నికి చెందిన కాశపాక సన్నీ అనే యువ కుడు సాయి కృష్ణ ఆసుపత్రిలో ప్రాణాప -ాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్న రక్తం కావాలని వైద్యులు చెప్పడంతో సమాచారం తెలుసుకున్న కాశపాక సన్నీ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి బాధితులకు ధైర్యం చెప్పాడు. ఈ సందర్భంగా ప్రణీధి పౌండేషన్ సభ్యుడు బోయిని వంశీ కృష్ణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడటానికి సహాయపడుతుందని, రక్తదానం ద్వారా యువత సమాజానికి రుణం తీర్చే వారవుతారని అన్నారు. ఇప్పటివరకు వివిధ వైద్య చికిత్సల నిమిత్తం రక్తదానం, ప్లేట్‌లెట్స్ ద్వారా ప్రణీధి పౌండేషన్ సభ్యులు 150 మందికి వరకు రక్తదానం చేశారని తెలిపారు. ఆపదలో వైద్యం నిమిత్తం రక్తం ఎవరికైనా అవసరం ఉంటే ప్రణీధి ఫౌండేషన్ ముందుంటుందన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీలో కంట్రోల్ రూం ఏర్పాటు

**సూర్య, చొప్పదండి**

రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చొప్పదండి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు మున్సిపల్ సిబ్బంది మేనేజర్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్,వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్నందున పట్టణ ప్రజలు అప్రమత్తముగా ఉండాలని సూచించారు. ఎవరూ కూడా అనవసరంగా బయటకు రాకూడదని తగు జాగ్రత్తలు పాటించగలరని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించరాదని తెలిపారు. అత్యవసర సేవల నిమిత్తం మున్సిపల్ కార్యాలయం లో 24x7 కంట్రోల్ రూం సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సమస్య ఉంటే దిగువ తెలిపిన సిబ్బందిని సంప్రదించాలని పేర్కొన్నారు.

డి. నరేష్ (మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్)-9533030550,
ఎ. అంజయ్య,జూ.అ. (ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్)-9063648877,
ఎస్. శివాణి (ఎన్విరాన్మెంట్ ఇంజనీర్)-9573324532,
బి. సురేష్, వార్డు ఆఫీసర్ -8693031871,
కె. లక్ష్మయ్య,వార్డు ఆఫీసర్-9550481107 లతో పాటు మరో 4 గురు బిల్ కలెక్టర్లు ఎస్. ప్రభాకర్,జె. అనిల్ కుమార్,ఎం. శ్రీనివాస్,ఎం డి. ఇమ్రాన్ అలీ అందుబాటులో ఉంటారని తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై క్రాంతి కుమార్**

**సూర్య, ఇల్లందకుంట**



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్సై క్రాంతి కుమార్ ప్రజలను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. అవసరం అయితేనే తప్ప ప్రజలు బయటికి రాకూడదని సూచించారు. వినాయక మండప నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఉంటే వెంటనే డయల్ 100 కు లేదా 8712670744/745 కి కాల్ చేయాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఎస్ అండ్ పిసి జమేదార్ లకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఎస్ అండ్ పిసి కార్యాలయం ఆవరణలో గల రీడింగ్ రూమ్ లో బదిలీపై, నూతనంగా వచ్చిన జమేదార్ లను ఘనంగా సన్మానిం చారు. బదిలీ వెళ్తున్న జమేదారులు తోట రాజేశం(ఆర్జీ-2), పోగుల అర్జున్ (ఆర్జీ-1), పదోన్నతి పొంది ఆర్జీ-3 డివిజన్ కి వచ్చిన నూతన జమేదారులుగా కందుల సదయ్య , విక్టర్ లకు టిబిజికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ కేంద్ర కమిటీ నాయకులు ఈసంపల్లి రమేష్, ఆర్జీ-3 ఎస్అండ్ పిసి డిపార్ట్మెంట్ కార్యదర్శి దేవరకొండ తిరుపతి, పొన్నం సదయ్య, పలకపాటి రామయ్య, పలిగిరి హరికిరణ్, యాకూబ్ జానీ, మామిడాల లక్ష్మీరాజం,పెండ్రి రాజగోపాల్, అగ్గి నాగరాజు,ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దంచి కొడుతున్న వానలు..

## - పోటెత్తుతున్న వరదలు..
## - జిల్లాల వారీగా హై అలర్ట్..
## - వరద ప్రాంతాల్లో ముఖ్య మంత్రి ఏరియల్ సర్వే..
## - సహాయక చర్యల కోసం రంగంలోకి సైన్యం.



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారడంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని 10 జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ (భారీ వర్షాలతో వచ్చే వరదలు) హెచ్చరికలు సైతం జారీ చేసింది వాతావరణ శాఖ. పలు జిల్లాల్లో విద్యా సంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు.ఇప్పటికే నిర్మల్, నిజామాబాద్ జగిత్యాల, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. అదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, సిద్దిపేట, వికారాబాద్‌తో పాటు పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మెదక్, కామారెడ్డి జిల్లాలు పూర్తిగా జలదిగ్బంధమయ్యాయి. ఈ రెండు జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షం కురిసింది. గ్రామాలు పట్టణాలు నీట మునిగిపోవడంతో పలు ఊర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. బిక్నూరు వద్ద జాతీయ రహదారి కొట్టుకుపోవడంతో ఆ మార్గం గుండా రాకపోకలను రాజీవ్ రహదారి గుండా కరీంనగర్ మీదుగా మళ్లించారు. కామారెడ్డి గుండా వెళ్లవలసిన పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. పలు రైళ్లను దారి మళ్లించి, మరి కొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది.

**- వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే**

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఏరియల్ మార్గం ద్వారా వరద ప్రాంతాలను పరిశీలించారు. పెద్దపల్లి, మెదక్, కామారెడ్డి జిల్లాని వరద ప్రాంతాలను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి సీఎం ఏరియల్ సర్వే నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరుకున్న ముఖ్యమంత్రి ప్రాజెక్టులోకి వస్తున్న వరద, ప్రస్తుతం నిల్వ ఉన్న నీటి విలువ, దిగువకు వదులుతున్న నీటిని గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలతో వరదలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలను అలర్ట్ చేసి సురక్షితమైన ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పురాతన ఇళ్లల్లో ఉండే ప్రజలను ఖాళీ చేయించాలని అన్నారు. వాగులు కల్వర్టులపై రాకపోకల నిషేధించాలని అధికారులకు సూచించారు. అంటువ్యాధులు రాకుండా అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**- పలు ప్రాజెక్టులకు పోటెత్తిన వరద నీరు..**

భారీ వర్షాల కారణంగా పలు ప్రాజెక్టులకు వరద నీరు పోటెత్తడంతో అధికారులు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలశయానికి భారీగా మరదలు వచ్చి చేరుతుండడంతో 18 గేట్లను ఎత్తి నీటిని వదులుతున్నారు. దిగువ మానేరు జలాశయంలోకి 55,829 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉంది. డ్యాములు నీటిమట్టం 920 అడుగులకు గాను 909. 10కు చేరింది. పెద్దపల్లి జిల్లా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండడంతో 40 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. వీటితోపాటు పలు ప్రాజెక్టులలో ప్రమాదకర స్థాయిలో వరద ప్రవాహం కొనసాగుతుడడంతో పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



**- వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు రంగంలోకి దిగిన సైన్యం**



దంచి కొడుతున్న వర్షాలతో వరదలు బీభత్సం సృష్టించాయి. ముంచెత్తిన భారీ వర్షాలు, వరదలలో సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలో 30 మంది వరకు చిక్కుకుపోయారు.వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కు ఇక్కడి పరిస్థితులు ఫోన్లో వివరించారు. వరదల్లో చిక్కుకున్న వారికోసం సహాయ చర్యలు చేపట్టేందుకు హెలికాప్టర్లను పంపించాల్సిందిగా కోరడంతో వెంటనే స్పందించిన రక్షణ శాఖ మంత్రి హకీంపేట ఎయిర్ఫోర్స్ అధికారులకు తక్షణమే సహాయ చర్యలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు అవతలి వైపు పశువులను మేపడానికి వెళ్లి వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని గురువారం సైనిక హెలికాప్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీసుల సహాయంతో ప్రత్యేక బోట్లలో వరదల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం తోపాటు వారికి అవసరమైన సామాగ్రిని అందజేస్తున్నారు.

## దూళికట్టలో టి బి నిర్మూలన శిబిరం

**సూర్య ఎలిగేడు**



టీ బి ముక్త భారత్ అభ్యాన్ లో భాగంగా గురువారం దూళి కట్టలో టీ బీ నిర్మూలన క్యాంపును నిర్వహించినట్లు పి హెచ్ సి వైద్యులు నిస్సి క్రిస్టిన తెలిపారు. ఈ వ్యాధిపై పలువురికి అవగాహన కల్పించి 137 మందికి ఎక్సరే పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరలు మరో 5 రోజుల పాటు నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సిందూర, సూపర్ వైజర్ లు సురేందర్, నాగమణి, లక్ష్మన్, ఎ ఎన్ ఎం లత, ఆశాలు స్వప్న, శారద, ఎక్సరే టెక్నీషియన్ ఆవేశ్, ఎల్ డి కంప్యూటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు

**సూర్య గంగాధర**



గంగాధర్ మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను బుధవారం అత్యంత పవిత్రంగా జరుపుకున్నారు. గ్రామాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయకుడికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. గల్లి గల్లిన వినాయకులను ప్రతిష్టించి అత్యంత వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు కుల సంఘాలు పాఠశాలలో సైతం వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. శుభకార్యాలలో మొట్టమొదటిసారిగా చేసే వినాయకుడి పూజకు అత్యంత ప్రాథమిక సంతరించుకుంది. ఉత్సవాలు దాదాపు తొమ్మిది రోజుల పాటు కొనసాగుతున్నట్లు భక్తులు తెలియజేశారు

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేసినట్లు, ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్, సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్ల బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, సంధవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, మేకల కొమురయ్య, సల్వాల సుమలత, తాత రాజు యాదవ్, మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అవార్డు ఫంక్షన్.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో రూబీ ఫంక్షన్ హాల్ లో ఆగస్టు 31 న జరుగునున్న అవార్డ్ ఫంక్షన్ కు హాజరు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ఆహ్వానం అందించారు. గురువారం మైనార్టీ నాయకులు ఆయన నివాసం లో కలిసి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో 2024%-%25 సంవత్సరానికి సంబంధించిన మైనారిటీ విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలలో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానిస్తారు.అంతకుముందు ఎమ్మెల్యే ప్రమాద వశాత్తు గాయపడగా వారి యోగ క్షేమాలు, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంలో మైనారిటీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, అధ్యక్షులు బారీ, ప్రధాన కార్యదర్శి మంజూర్, విద్యా కమిటీ సభ్యులు మునీముద్దీన్, సాజిద్ పట్వారి, నసీం, మైనారిటీ నాయకులు ఆదిల్ , సుల్తానుద్దీన్ అహ్మద్, సయ్యద్ సుభాన్, పట్వారీ షకీల్ తదితరులు పాల్గొన్నారు.





## భారీ వర్షాలకు కూలిన ఇంటి గోడ

**సూర్య - మానకొండూర్ :**

గత రెండు రోజులుగా కుర్చున్న భారీ వర్షాలకు మానకొండూరు గ్రామంలో బొల్లం మల్లమ్మకు చెందిన పెంకుటిల్లు వెనుక భాగం కూలిపోయింది. ఇదే గ్రామానికి చెందిన భాష వేణి కనుకమ్మ ప్రహరీ గోడతో పాటు బెస్మెట్ కూలిపోయింది.ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకోగా భారీ వర్షాలతో ఆ షెడ్లు కూలిపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిత్యవసర వస్తువులతో పాటు సామగ్రి తడిసిపోయిందని ఆవేదన చెందారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైదరాబాద్ జడ్జి శ్రీకుశ

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రంకొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని గురువారం హైదరాబాద్ జడ్జి శ్రీకుశ జగిత్యాల కోర్ట్ జడ్జి నిక్షయ వేరువేరుగా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఏ చిలుక శ్రీనివాస్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




# హుజురాబాద్‌లో కొలువైన గణనాథులు

## - జోరు వానలో కొనసాగుతున్న పూజలు









**సూర్య, హుజురాబాద్**

కోరిన కోర్కెలు తీర్చే, అన్ని విఘ్నాలను తొలగించే పరమేశ్వరుని కుమారుడైన వినాయకుడి పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకొని వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తులు బుధవారం హుజురాబాద్ లో పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను నెల కొల్పగా గణేశ విగ్రహాలన్ని కొలువు తీరాయి. బుధవారం హుజురాబాద్ డివిజన్ లోని అన్ని ప్రాంతాల్లో గ్రామ గ్రామాన భక్త సమాజాల వారు వినాయక విగ్రహాలను నెలకొల్పారు. బుధవారం నుండి వినాయక విగ్రహానికి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన 18 అడుగుల వినాయక విగ్రహం, సాయిబాబా ఆలయం పక్కన ఏర్పాటు చేసిన 16 అడుగుల వినాయక విగ్రహంతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. భక్త సమాజాల వారు సైతం వినాయక మండపాలను అందంగా అలంకరిస్తుండడంతో ఆ ప్రాంతాలన్ని దేదీప్య మానంగా వెలిగిపోతున్నాయి. భక్తులు గణేష్ విగ్రహాలను సందర్శించి భక్తి భావంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధ, గురు వారాలలో వర్షం కురిసినప్పటికి భక్తులు వినాయక మండ´పాల వద్ద పూజలను కొనసాగించారు. ఆయా ప్రాంతాలలోని భక్త సమాజాల సభ్యులు, ఇతర భక్తులు వినాయక మండపాల వద్ద జరిగే పూజలకు హాజరై గణేశుని దీవెనలు పొందు తున్నారు. కాకతీయ కాలనీ,



కాకతీయ యూత్ లు ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలు సైతం అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో వినాయక మండపాల వద్ద వేద పండితులు పూజలు నిర్వహించి భక్తులకు వినాయక చవితి ప్రాశస్త్యాన్ని వివరిస్తున్నారు.

# సూరయ్యపల్లిలో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య, మంథని**

మంథని మండలం సూరయ్యపల్లి లో లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్(సెంట్రల్ లైటింగ్) సిస్టమ్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద సెంట్రల్ లైటింగ్ కావాలని గ్రామ నాయకులు అడిగిన వెంటనే ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేశారని తెలిపారు. సూరయ్యపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో శ్రీధర్ బాబు తీసుకు వెళ్తారని ధీమా వ్యక్తం చేశారు. రైతులు ప్రధానంగా గ్రామంలో పొలాలకు వెళ్లే రహదారులు కొంచెం ఇబ్బందిగా ఉంది అని కూడా గ్రామ నాయకులు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, దానికి కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. రానున్న రోజులలో స్థానిక సంస్థల ఎలక్షన్లలో సర్పంచ్ మొదలుకొని ఎంపీటీసీ,



జెడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మన గ్రామాలను మన మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లాలని కోరారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి అనేది మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తోనే సాధ్యమని అన్నారు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరి తరపున రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, మాజీ సర్పంచ్ మంథని కరుణ కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు భీముని వెంకటస్వామి, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నెబోయిన ఓదెలు, యూత్ కాంగ్రెస్ మంథని టౌన్ అధ్యక్షులు పెంటరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక శ్రీనివాస్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంజర్ల మల్లేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల నాగేష్, మాజీ వార్డు సభ్యులు ఎరుకల సురేష్, నాయకులు జంజర్ల రాజు, జంజర్ల గట్టయ్య, కోరబోయిన కృష్ణ, చెరుకుతోట రమేష్, తానికంటి రామక్క, మందల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, కొండ్ర రాజయ్య గౌడ్, కమ్మగోని శంకర్ గౌడ్, రాఘవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్ గౌడ్, బొద్దుల శ్రీనివాస్, నక్క తిరుపతి, జంజర్ల అమరేందర్, రేపాక రాజు, గ్రామ ప్రజలు రేపాక మల్లయ్య, రౌతు రాజయ్య, రేపాక రాములు, రేపాక శంకర్, బొద్దుల కొమురయ్య, మంథని లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న ధర్మపురి గోదావరి

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - రామాలయం వరకు చేరిన గోదావరి నీటిమట్టం - ఎస్సై ఉదయ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధర్మపురి గోదావరి ఉధృతంగా ప్రవహిస్తు నందున ప్రవహిస్తున్నందున గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం గోదావరి వరద ఉధృతిని ఆయన పరిశీలించి బారికెట్లను ఏర్పాటు చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న భారీ వరద వలన ప్రాజెక్టు స్పిల్వే వరద గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి నీటిని సుమారు 2.5 లక్షల క్యూసెక్కుల వరకు నదిలోకి విడుదల చేయటం జరిగింది అని తెలిపారు. అలాగే కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంతం లో కురుస్తున్న వర్షాల కారణంగా ఈరోజు రాత్రి కడెం ప్రాజెక్టు వరద గేట్లు కూడా ఎత్తి నీటిని విడిచే అవకాశం ఉందని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కడెం ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్రెల కాపరులు, చేపలు పట్టే వారు, రైతులు, సామాన్య ప్రజలు గోదావరి నది సమీపంలోకి వేళ్ల కూడదని హెచ్చరించారు.



# రాజన్న సేవలో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ కళ్యాణ మండపంలో వేద పండితులు మరియు ఆలయ అర్చకులు ఎస్పీని ఆశీర్వదించి, స్వామి వారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్, ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు మరియు ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన మూలవాగు

## - పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

**సూర్య కోనరావుపేట**



రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కు మండలంలోని నిమ్మపల్లి మూల వాగు నిండిపోయి అలుగు పారుతుంది. దీంతో మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగు పరివాహక గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. మండలంలోని మూలవాగుపై ఉన్న లోలెవెల్ బ్రిడ్జిలు కొట్టుకుపోయాయి. దీంతో రైతులు,గ్రామస్తులకు రవాణా కష్టాలతో తిప్పలు పడుతున్నారు. మూలవాగు ప్రవహిస్తుండడంతో మామడిపల్లి%–%నిజామాబాద్,బావుసాయిపేట%–%వెంకట్రావుపేట,వట్టిమళ్ళ%–%నిమ్మపల్లి గ్రామాలకు రస్తాలు బందయ్యాయి. మూలవాగు పరివాహక గ్రామాలకు వెల్లే ప్రయానికులు వాగు ప్రవాహం నుండి వెల్లవద్దని ఎస్సై ప్రశాంత్ రెడ్డి సూచించారు. వర్షాల దృష్ట్యా అత్యవసరం అయితే తప్ప బయటికి వెల్లవద్దని,కరెంట్ స్థంభాలు ,వైర్లను ముట్టుకోవద్దని సూచించారు.

# వినాయకునికి వినతి పత్రం


**సూర్యకోనరావుపేట**



విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోనారావుపేటలో ఏబీవీపీ స్టేట్ లీడర్ పూజ్యం కార్తీక్ నాయకులతో కలిసి డిమాండ్ చేస్తూ వినాయకునికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులకు కాలేజీల్లో తమ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని స్టూడెంట్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, కొలనూరు ప్రైమరీ స్కూల్లో కిచెన్ రూమ్ లేక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు పెట్టే అన్నంలో పురుగులు వస్తున్నాయని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కారం చేయకపోతే మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కార్తీక్, నాయకులు తదితరులు ఉన్నారు.

# నిండు గర్భిణిని కాపాడిన అధికారులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం మద్దిమల్ల తండాలో నివసించే అంగోతు కవిత నిండి గర్భంతో వాగు ఉధృతి కారణంగా ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితిలో చిక్కుకుంది. సమాచారం అందుకున్న తహ శీల్దార్, ఎంపీడీవో సకాలంలో స్పందించి, అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తిగా స్పందించిన అధికారులపై కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉధృతంగా వాగు.. దాటే ప్రయత్నం చేయవద్దు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం ఉమ్మడి మద్దిమల్ల గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్నా భారీ వర్షాలకు రాయిని అలుగు దూకడంతో కాశి తండాలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో 30 కుటుంబాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి మద్దిమల్ల ప్రజలు అందరు వాగు దాటే ప్రయత్నం చేయకూడదు అప్రమత్తంగా ఉండాలని చేపలు పట్టడానికి వెళ్ళవద్దని తాసిల్దార్ ముక్తార్ పాషా, ఎస్సై వేముల లక్ష్మన్, తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై నోరు మెదపని బండి సంజయ్

### - మతం పేరుతో బీజేపీ బిసి రిజర్వేషన్ అడ్డుకునే కుట్రలు - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడిన వాక్యాలపై ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఒక బీసీ బిడ్డగా బండి సంజయ్ బీసీ బిల్లుపై నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి పెంచడం లేదని బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. 11 సంవత్సరాల బిజెపి పాలనలో పేద ప్రజలకు చేసింది ఏంటని, జన్ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశ ప్రజలను మోసం చేసింది వాస్తవం కాదా అని నిలదీశారు. మీరిచ్చిన హామీలు ఏమయ్యాయి అని బండి సంజయ్‌ని మా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అడిగితే తప్పు అని ప్రశ్నించారు. మీరిచ్చిన హామీలు ఏమయ్యా అని ప్రశ్నిస్తే మాపై విమర్శలు చేయడమేంటి అని వ్యాఖ్యానించారు. బీసీ బిడ్డల రిజర్వేషన్లను నోటికాడు బుక్కలాక్కున్నది బిజెపి ప్రభుత్వం అని, సాటి బీసీగా బీసీ రిజర్వేషన్లపై బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. ఆనాడు బండి సంజయ్ ని బిజెపి అధ్యక్ష పదవి నుంచి తొలగించినప్పుడు ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఒకసాటి బీసీ బిడ్డగా ఖండించాడని, ఆనాడు రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి బండి సంజయ్ ని ఎందుకు తప్పించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వం ఓట్ చోరీ ఎలా చేసిందో దేశ ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చెప్పారని, కర్ణాటకలో ఒక నియోజకవర్గంలో ఆరు నెలల్లో లక్ష ఓట్లు ఎలా వచ్చాయంటే ఇప్పటివరకు సమాధానం లేదన్నారు. కౌంటింగ్ చేస్తున్న సందర్భంగా ఆరు నియోజకవర్గాల్లో మెజారిటీతో ఉన్న మా అభ్యర్థి ఒక నియోజకవర్గ వచ్చేసరికి 30 వేల తేడాతో ఎలా ఓడిపోయారన్నారు. ఓట్ చోరీ చేసి ఎన్నికల్లో విజయం సాధించింది నిజం కాదా అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఒక ఇంట్లో 20 నుండి 30 ఓట్లు ఎలా వచ్చాయని మా మహేష్ కుమార్ గౌడ్ అడిగితే ఇప్పటివరకు బండి సంజయ్ నుండి సమాధానం లేదని, దిష్టిబొమ్మ దహనం చేస్తూ ఒక ఘర్షణాత్మక వాతావరణం తయారయ్యాల చేసింది మీరు కాదా అన్నారు. మేమువ్మాటికి హిందువులమే ప్రతిరోజు ఉదయం లేచింది మొదలు దేవుని ఆరాధిస్తూనే ఉంటాం అని స్పష్టం చేశారు. మీలాగా దేవుని పేరు చెప్పి ఎప్పుడూ ఓట్లు అడగలేదని, పార్లమెంట్ ఎన్నికల ముందు రాముని పేరుతో అక్షంతలు పంపి ఓట్ల రాజకీయం చేసింది బిజెపి వారు కాదా అన్నారు. దేశంలోకి రోహింగ్యులు చొరబడుతున్నారంటున్నారే 11 నుండి మీరేం చేస్తున్నారని వారిని పట్టుకొని వెనుకకు ఎందుకు పంపించలేకపోతున్నారన్నారు. వారి చొరబాటును ఎందుకు ఆపలేకపోతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే మతం పేరుతో దాన్ని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామనీ పేర్కొన్నారు.

# ఆదిదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలే

### - పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య, మంథని**



హిందువులు ఆరాధ్యదైవంగా కొలిచే ఆదిదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. వినాయక చవితి సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరు ఏశుభకార్యం చేసినా మొదటగా వినాయకుడినే పూజిస్తారని, వినాయకచవితి సందర్భంగా ఈ రోజు నుంచి తొమ్మిదిరోజుల పాటు అత్యంత భక్తితో పూజిస్తామని తెలిపారు. ప్రజలంతా వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

**- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...**

పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతగా గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజ గృహలో మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేచేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన లో భాగంగా విత్తన గణపతులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని గొప్ప సంకల్పంతో మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ముందుకు వెళ్తున్నారని అన్నారు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌తో హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. పర్యావరణ ప్రేమికుడిగా పర్యావరణాన్ని కాపాడేందుకు, చెట్లను పెంచేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించిన మహోన్నతమైన వ్యక్తి జోగినపల్లి సంతోష్ కుమార్ అని కొనియాడారు. విత్తన గణపతులను తొమ్మిది రోజులు పూజించిన తర్వాత ఆ విగ్రహంపై నీళ్లు పోస్తే నీళ్లు ఎరువుగా మారుతాయని అందులో ఉండే విత్తనం మొక్కగా ఎదుగుతుందని వివరించారు. గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్న జోగినపల్లి సంతోష్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని నియోజకవర్గ ప్రజల పక్షాన ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

### సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ జన్మదినం

# సందర్భంగా ఘనంగా సేవా కార్యక్రమాలు

### - రక్తదానం, ఉచిత ఆరోగ్య శిబిరం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ జన్మదిన వేడుకలు బుధవారం విశేషంగా, ఉత్సాహభరితంగా, సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించబడ్డాయి. సాధారణంగా పుట్టినరోజు వేడుకలు కేవలం శుభాకాంక్షలతో, కేక్ కటింగ్‌తోనే పరిమితమైపోతుంటే, సయ్యద్ నసీర్ తమ జన్మదినాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చి, ప్రజలకు మేలుచేసే ఒక స్ఫూర్తి దాయకమైన ఉదాహరణగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించబడగా, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాలొన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం అనే నానుడిని నిలబెట్టే విధంగా పెద్ద సంఖ్యలో యువకులు, శ్రేయోభిలాషులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ప్రతి రక్తం చుక్క ఒక విలువైన ప్రాణాన్ని కాపాడగలదని, అందుకే ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలని వైద్యులు మరియు అతిథులు పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ పులి ధర్మేందర్ (M.B.B.S, M.D.DCH) చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు చేసి మందులు అందించారు. ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లలకు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరమని, ఈ తరహా ఆరోగ్య శిబిరాలు చాలా ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన దాన మని, ఇది మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అలాగే సన్ షైన్ స్కూల్ విద్యార్థులకు కేవలం విద్య మాత్రమే కాకుండా, సేవా భావం, దేశభక్తి, పరిశుభ్రత వంటి విలు వలను కూడా నేర్పడంలో ముందంజలో ఉందని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు అందించిన ప్రేమ, ఆదరణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం అనేది ప్రాణా లను రక్షించే అమూల్యమైన దానం, కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ దాతృత్వంలో భాగస్వాములు కావా లని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగి స్తామని తెలిపారు. అదనంగా ఆయన నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసి పేద ప్రజలకు తోడ్పాటునందించారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ ప్రముఖ సభ్యులు పెద్దపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోడకుంట రామ్‌కిషన్, పెద్దపల్లి రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ పాల్గొన్నారు.

# మండపాల్లో కొలువుదీరిన వినాయకులు

**- భక్తిశ్రద్ధలతో పూజలు, నైవేద్యాలు**

**- ఆగస్టు 27నుండి 4 సెప్టెంబర్ వరకు నవరాత్రి ఉత్సవాలు**

**సూర్య, మంథని**



ఊరురా వాడవాడల్లో దేదీప్యంగా, శోభాయ మానంగా అలంకరించిన మండపాల్లో బుధవారం శ్రీ వినాయకుని విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రతి సంవత్సరం భద్రాపద మాసంలో వచ్చే చవితి తిథి రోజున వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం సంప్రదాయం. ఆదిదేవుడైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 4 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీ విఘ్నేశ్వర అనుగ్రహం ఉంటే అంతా శుభం జరుగుతుందని ప్రగాఢ విశ్వాసంతో భక్తులు ఈ తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తుంటారు. నవరాత్రుల చివరి రోజున పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ శ్రీ విఘ్నేశ్వరుని ఊరేగింపు నిర్వహించిన అనంతరం పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేస్తారు.

## రాజరాజేశ్వర జలశయానికి భారీ వరద నీరు

**- 97 వేల ఎనిమిది వందల యాభై క్యూసెక్కుల ఇన్ఫ్లో**

**- 55350 క్యూసెక్కుల ఔట్ ఫ్లో**

**సూర్య, బోయినపల్లి**



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని మాన్వాడ శ్రీ రాజ రాజేశ్వరి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో 18 గేట్లు ఎత్తి ఎల్ఎండికి నీటిని వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. 12 గేట్లు 1.50 మీటర్లు,5 గేట్లు మీటరు మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. గత రెండు రోజులుగా కామారెడ్డి నిజామాబాద్ జిల్లాల లో భారీ వర్షాలు పడుతుండడంతో రాజరాజేశ్వర జలాశయానికి భారీగా వరద నీరు వస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎగువ మానేరు ఉగ్రరూపం దాల్చడంతో 82,350 క్యూసెక్కుల నీరు రాజ రాజేశ్వర జలాశయానికి వస్తుండగా ఎస్సారెస్పీ, గాయత్రి పంపు హౌస్ నుండి 15500 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. 17 గేట్ల ద్వారా ఎల్ఎండికి 45635 క్యూసెక్కులు, ప్యాకేజీ 10 ద్వారా అన్నపూర్ణ జలాశయానికి 9600 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు తెలిపారు ప్రస్తుతం జలాశయంలో 21.334 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. జలాశయం సామర్థ్యం 27.55, ప్రస్తుత నీటి మట్టం 21.334.

## కమాన్ పూర్ మండలంలో భారీ వర్షాలు

**- పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో గత రెండు రోజులుగా వర్షాలు ఎడతెరిపి కురుస్తున్నాయి. మండలంలోని చెరువులు కుంటలు జలకళతో కలలాడుతున్నాయి. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు బాపూజీ నగర్‌లో కొత్త ప్లాట్‌లలో సురేష్‌కు చెందిన నూతన గృహం ప్రహరీ గోడ పూర్తిగా పడిపోగా ఇంటి పరిస్థితి ప్రమాదకరంగా మారింది. అలాగే గుండారంలో జీ రమేష్ కు చెందిన ఇంటి పైకప్పు పూర్తిగా కూలిపోయింది. గుండారం రిజర్వాయర్ లోకి గౌరీ గుండం ద్వారా భారీగా నీరు చేరడంతో మత్తడి పై నుండి జాలు పాడుతోంది. మండలంలోని గుండారం, జూలపల్లి నాగారం,పేరపల్లి, కమాన్ పూర్ పెద్ద చెరువు తదితర గ్రామాల్లోని చెరువుల కుంటలు నిండుకుండలా కళకళలాడుతున్నాయి. వర్షాలు కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలను ముట్టకూడదని ఎన్పీడీసీఎల్ ఏఈ అశోక్ కుమార్ ప్రజలను కోరారు. కాగా ప్రజలు భారీ వర్షాలతో దృశ్య పాత గృహాల్లో ఉండకూడదని, కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ప్రజలను కోరారు. జాగ్రత్త ఉండాలని పేర్కొన్నారు.

## నక్కల స్వామికి ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు

**- హర్షం వ్యక్తం చేసిన పెగడపల్లి గ్రామస్తులు**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన నక్కల స్వామికి ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు లభించింది. కరీంనగర్‌లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న నక్కల స్వామికి మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ వారు ఉత్తమ లైబ్రేరియన్‌గా అవా ర్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తున్న తన సేవలను గుర్తించి మద్రాసు లైబ్రేరియన్ అసోసియేషన్ వారు అవార్డును ప్రధానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుడైన నక్కల స్వామికి ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పెగడపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# భారీ వర్షాలతో పొంగిన వాగులు,తెగిన కల్వర్టులు

**- ఇండ్లలోకి చేరిన భారీ వరద,జన జీవనం అస్తవ్యస్తం - తక్షణ చర్యలు చేపట్టిన అధికారులు**

**సూర్య,రాయికల్**

మండల వ్యాప్తంగా రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లోని గ్రామాల్లో చెరువులు నిండి పొంగి పొర్లడం,వరదలతో వాగులు ఉధృతంగా ప్రవహించడంతో జన జీవనం అస్తవ్యస్తం అయ్యింది.రాయికల్ పట్టణం లోని పటేల్ విగ్రహం,శివాజీ వాడ,మత్తడి వాడ తో పాటు పట్టణ శివారు కాలనిలు వరద నీటితో మునిగిపోయాయి.అలాగే పలు కాలనీలలో మురికి కాలువలు లేకపోవడంతో వరద నీరు,మురికి నీరు ఇండ్లలోకి చేరి కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మండలంలోని రామాజీపేటలి బోర్నపల్లి ప్రధాన రహదారి కల్వర్టు పై





నుండి,అలాగే రామాజీపేట, మూటపల్లి, కొత్తపేట, భూపతిపూర్, ఇటిక్యాల, బోర్నపల్లి, సింగరావు పేట్ గ్రామాల్లో గల కల్వర్టుల వద్ద వరద ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మూటపల్లి తాళ్ల ఒర్రె వరద ప్రవాహం కు తెగిపోయింది.బోర్నపల్లి గ్రామంకు వెళ్ళే దారిలో అటవీ ప్రాంతంలో కల్వర్టు పైనుండి వరద ప్రవాహంతో బోర్నపల్లి,కడెం ప్రాంతాలకు రవాణా నిలిచిపోయింది. గోదావరి పూర్తి స్థాయిలో నిండి వరద ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.భూపతిపూర్ గ్రామంలో వరద నీటితో పాటు ఎస్సారెస్పీ నీరు కలవడంతో ఇండ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో వరదలకు పంట పొలాలు,మొక్కజొన్న మొత్తం నీట మునిగిపోయాయి.కాగా మండల వ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ రాయికల్ ఎంపిడిఓ చిరంజీవి,తహసిల్దార్ నాగార్జున, ఎస్సై సుధీర్ రావు,మున్సిపల్ కమిషనర్ మనోహర్ లు సూచిస్తూ,తమ సిబ్బందితో కలిసి తక్షణ రక్షణ చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమం లో ఆర్.ఐ.లు పద్మయ్య, దేవదాసు,పంచాయతీ కార్యదర్శులు,మున్సిపల్, పోలీస్ సిబ్బంది, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఎఫ్ జి ఆటలలో జోనల్ స్థాయికి

# 20 మంది క్రిసెంట్ హై స్కూల్ విద్యార్థులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్‌లోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఈ నెల 21, 22, 23 తేదీలలో నిర్వహించిన ఎస్ ఎఫ్ జి (School Games Federation of India) క్రీడా పోటీలలో క్రిసెంట్ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు.తమ అద్భుత ప్రదర్శనతో 20 మంది విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని యాజమాన్యం పేర్కొంది. ముఖ్యంగా వాలీబాల్ అండర్-17 జట్టు మొదటి స్థానం సాధించి జోనల్‌కు అర్హత సాధించింది.వ్యక్తిగత




విభాగాలలో కూడా విశేష విజయాలు సాధించారు:రన్నింగ్ (అండర్-17) రుతిక - 1వ స్థానం, పల్లవి - 2వ స్థానం, ఇర్ఫాన్ - 3వ స్థానం షాట్‌పుట్ (అండర్-17) రాంతేజ్,లాంగ్ జంప్ (అండర్-14) లాస్య,షాట్‌పుట్ (అండర్-14) సిరి చందన,ఇవేకాక ఖో-ఖో, కబడ్డీ తదితర విభాగాలలో కూడా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎస్ డబ్ల్యు ఆయాజ్, సీఈవో సయ్యద్ తాహా బిలాల్, ఎండి జమిరుద్దీన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. "విద్యార్థుల కృషి, క్రీడాస్ఫూర్తి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారం వలననే ఈ ఘనత సాధ్యమైందని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులకు పాఠశాల తరపున అభినందనలు తెలిపారు.

## మార్కెట్ యార్డ్ కొరకు భూమి కేటాయించాలని మంత్రికి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొరకు భూమి కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు కోరారు. హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కమాన్ పూర్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధి జల్లిపల్లి లో 41 సర్వే నెంబర్ నందు ఉన్నటువంటి ఐదు ఎకరాల 30 గుంటల స్థలంలో 20 గుంటలు స్మశాన వాటిక పోగా ఐదు ఎకరాల స్థలాన్ని జూలపల్లి గ్రామానికి చెందిన వరి కొనుగోలు కేంద్రాన్ని వాడుకోవడం జరుగుతుంది. ప్రస్తుత భూమిని 20 సంవత్సరాల నుండి సింగరేణి ఖాళీగా ఉంచడం వలన అట్టి భూమి గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీగా ఉంటుంది. దీంతో ఆ యొక్క భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించాల్సిందిగా ఏఎంసీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబును కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఆ భూమిని పరిశీలించవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రైతులు జబ్బర్ ఖాన్, బొజ్జ సతీష్, కామెర నరేష్, తదితరులు ఉన్నారు.

## సమయస్ఫూర్తి సాయంతో గర్భిణీ సురక్షితం

**- జెసిబి సాయంతో గర్భిణీని వరద దాటించిన యువకులు**

**సూర్య,రాయికల్**

వరద ప్రవాహాన్ని చూసేందుకు వచ్చిన యువకులు, సమయస్ఫూర్తి ప్రదర్శించి,పురిటి నొప్పులు పడుతున్న గర్భిణీని జెసిబి సాయంతో వరద ప్రవాహం నుండి రక్షించిన వైనం మండలంలోని రామాజీపేట గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల ప్రకారం మండలంలోని వడ్డే లింగాపూర్ మంక్యా నాయక్ గ్రామానికి చెందిన ఓ గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో అత్యవసర వైద్యం కోసం గ్రామం నుండి రాయికల్ వచ్చే మార్గంలో రామాజీపేట శివారులో బ్రిడ్జి పై నుండి వరద ఉధృతంగా ఉండటం తో దాటలేని పరిస్థితులలో ఉండగా,రామాజీపేట యువత ఆలోచనతో జెసిబి తెప్పించి, వారిని బ్రిడ్జి దాటించడం జరిగింది.గర్భిణి స్త్రీ కల్వర్టు వరద నుండి బయటకు వచ్చేసరికి అంబులెన్స్ వచ్చి ఉండటంతో,ఆమెను అంబులెన్స్ వాహనంలో ఎక్కించుకుని ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.దీంతో సమయస్ఫూర్తి ప్రదర్శించి,తమ ప్రాణాలను రక్షించినందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు యువకులను అభినందించారు.



## కల్లూరు రాయికల్ వంతెన జలమయం

**- రవాణా నిలిపివేత**

**సూర్య, కోరుట్ల రూరల్**

రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు కల్లూరు రాయికల్ గ్రామాలను కలిపే కల్లూరు వాగు పై ఉన్న వారధి పూర్తిగా మునిగిపోయి జల దిగ్బంధం కావడంతో కోరుట్ల నుండి కల్లూరు మీదుగా రాయికల్ వెళ్లే రహదారిని మూసివేయడం తో రాకపోకలు నిలిచిపోయాయి మీ అందరి సేవకుడు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఓటర్ ముసాయిదా జాబితా ప్రదర్శన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 24 గ్రామపంచాయతీ వార్డుల వారీగా ఓటర్ ముసాయిదా జాబితాను ఎంపీడీవో అల్లం పూర్ణ చందర్ రావు ఆధ్వర్యంలో ప్రదర్శించారు. అనంతరం నోటీసు బోర్డుపై జాబితాను ఉంచారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు నోటీసు బోర్డు పైన వార్డుల వారీగా ఓటర్ ముసాయిదా జాబితాను అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కొలువు దీరిన గణనాథులు

**- పూజలు నిర్వహిస్తున్న భక్తులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వాడ వాడల ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని మంటపాల వద్ద గణనాథుడు కొలువుదీరాడు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. మంటపాలను ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసి భక్తులు వసతులు కల్పించారు. అర్చకులు పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదము నైవేద్యము అందించారు. భక్తులు మంటపాల వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్, నూనెటి సంపత్ యాదవ్ ల తో పాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మా మొర ఆలకించవా?

**- గణనాథ జీవో 317 బాధితుల ఆవేదన**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వాడ,వాడల నెలకొల్పిన గణనాథుని దర్శించుకుని మా జీవో 317 బాధితుల సమస్యను త్వరగా "స్థానికత" ఆధారంగా పరిష్కరింపబడే విధంగా ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగేలా చూడాలని, మా మొర ఆలకించవా గణనాథా అని ,317 జీ.ఓ.బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులు లేఖలు సమర్పించినట్లు 317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ రాష్ట్ర నాయకులు కూరపాటి సత్య ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ హైకోర్టు కూడా ఆంధ్రప్రదేశ్కు కేటాయించబడిన ఐఏఎస్ వాణి ప్రసాద్‌ను స్థానికత ఆధారంగా తెలంగాణకు కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. దీని ఆధారంగా జీవో 317 బాధితులు అందరిని "స్థానికత "ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి పరామర్శించారు. పెద్దపల్లి సాక్షి టీవీ రిపోర్టర్ రాజు, మాజీ కౌన్సిలర్ బిక్షపతి ల తండ్రి లైసెట్టి భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి స్వగ్రామం దొంగతుర్తి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన భూమయ్య చిత్రపటానికి పూలమాలవేసి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం పెద్దపల్లి 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నాంసాని నరేష్ బాబు తండ్రి మోహన్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో వారి నివాసంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతి చెందిన మోహన్ చిత్రపటం వద్ద పూల గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ముత్యం లక్ష్మణ్ గౌడ్, శంకర్, మహేష్ ఉన్నారు.

### ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్‌ను

# పారామెడికల్ స్టాఫ్‌కు రద్దు చేయాలి

### - జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పని చేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి సి హెచ్ ఓ, హెల్త్ ఎడ్యుకేటర్, పీహెచ్ఎన్, ఎంపీహెచ్ ఈ వో,హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలకు ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టంను రద్దు చేయవలెనని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఫీల్డ్ సిబ్బంది వారి విధుల్లో ఎక్కువ భాగాన్ని గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాల కోసం, సర్వేలు టీకా కార్యక్రమాల కోసం, తల్లి శిశు ఆరోగ్య సేవలు ఇతర ఫీల్డ్ పనుల్లో గడుపుతారు. ఇటువంటి సిబ్బందిని ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాల వద్దకు వచ్చి ఫేషియల్ గుర్తింపు ద్వారా హాజరు నమోదు చేయమని ఇబ్బంది పెట్టడం వల్ల ఫీల్డ్ పనికి అంతరాయం కలుగుతుందని, హాజరు కోసమే సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రయాణించవలసి రావడం వల్ల సమయము పనుల వృధా జరుగుతుందని తెలిపారు. దీనివలన సేవల పంపిణీ తగ్గిపోతుంది. ప్రజల ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. అందుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఫీల్డ్ స్థాయి సిబ్బందిపై ఏ బి ఏ ఎస్ ఫేషియల్ అటెండెన్స్ అమలు చేయడానికి నిలిపివేయాలని దాని స్థానంలో మాన్యువల్ రిజిస్టర్లు సూపర్వైజర్ ధ్రువీకరణ లేదా ఫీల్డ్ ఆక్టివిటీ రిపోర్ట్ లో వంటి సౌకర్యవంతమైన పద్ధతులను పరిగణలోకి తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గము చైర్మన్ ఏ రాజేశం, ట్రెజరర్ లింగ రామ్మోహన్ ధనుంజయ్, నాగభూషణం, మధురిమ, రాజశేఖర్, సాగర్ రావు, భూమేశ్వర్, శంకర్ కుతు బుద్దీన్, మురళీధర్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా ప్రదర్శన

**సూర్య,రాయికల్**



తెలంగాణా రాష్ట్ర ఎన్నికల సంఘం,జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల కొరకు రాయికల్ మండలములోని 32 గ్రామ పంచాయతీల యొక్క వార్డు వారీ ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగినదని ఎంపీడీవో చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు – 39412 మంది కాగా,వీరిలో పురుషులు– 18554, స్త్రీలు – 20858 మంది కలరని ఆయన తెలిపారు.32 గ్రామాలకు సంబందించిన పోలింగ్ కేంద్రముల జాబితా గ్రామ పంచాయతీ,మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డులపై ఉంచడం జరిగిందని, ఇట్టి ముసాయిదా గ్రామ పంచాయతీ వార్డు వారీ ఓటర్ల జాబితా విషయములో ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల ఆగస్టు 28 నుండి 30 తేదీ వరకు గ్రామ పంచాయతీలలో కానీ,మండల ప్రజా పరిషత్ కార్యాలయము రాయికల్ యందు కానీ వ్రాతపూర్వకముగా అభ్యంతరములు సమర్పించినచో,పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమములో ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శి,సిబ్బంది పాల్గొన్నారు.

### మెటుపల్లి మాజీ జెడ్పిటిసి కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి

# కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మెట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కాటిపెల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి ల కుమారుడు శ్రీకర్ రెడ్డి బుధవారం వినాయకుని తీసుకొచ్చేందుకు ట్రాక్టర్లో వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి కెనాల్ లో పడిపోయింది ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రమాదం నుండి బయట పడగా శ్రీకాంత్ గల్లంతయ్యారు.కెనాల్ లో గల్లంతైన కుమారుడి ఆచూకీ కోసం కన్నీరు మున్నీరు అవుతున్న శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన స్వగృహం పెద్దాపూర్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి



లక్ష్మణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నీటిపారుదల శాఖ అధికారులతో గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఆయన తెలిపారు.వర్షాలు ఎక్కువగా కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అనుకుంటేనే ప్రజలు బయటకు రావాలని ఆయన కోరారు.ఈ పరామర్శలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల,మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్,జెట్టి లింగం,మండల అధ్యక్షులు అంజిరెడ్డి, మెట్పల్లి, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారులు శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి,మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు, కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, వివిధ శాఖల అధికారులు,నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల పట్ల విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వచ్చే ఆకస్మిక వరదల నేపథ్యం లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, వాటి రక్షణకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని వినియోగారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందజేయడానికి అధికారులు, క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి సూచించారు.నిర్మల్, కామారెడ్డి పర్యటనలో భాగంగా మార్గ మధ్యలో మెట్‌పల్లి డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్షాల అత్యవసర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఉద్యోగి ఇలాంటి విపత్తు సమయంలో రేయింబవళ్ళు కష్టపడి పనిచేయాలని, ప్రమాదాలు ముందే ఊహించి తక్షణం స్పందించాలని, అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సెక్షన్ లో కాంట్రాక్టర్లను యంత్రాలు, కార్మికులతో సిద్ధంగా ఉంచాలని స్తంభాలు, సామగ్రి నిలువ ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మెట్‌పల్లి డీఈ మధుసూదన్, ఏడీఈ మనోహార్,ఏఈలు అమరేందర్, రవి, ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్,అజయ్,జేఏఓలు రాజశేఖర్, కరీం,రాజేష్, తిరుపతిరావు పాల్గొన్నారు.

## దేశాయిపల్లి లో బంగారు ఆభరణం చోరి

**సూర్య, వీణవంక**

గుర్తుతెలియని వ్యక్తులు బంగారం అపహరించుకుపోయిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన వృద్ధురాలైన పాకాల కనుకమ్మ మెడలో సుమారు రెండు తులాల బంగారు పుస్తేల తాడును గుర్తు తెలియని వ్యక్తులు ఆమె నిద్రిస్తున్న ఇంట్లో అపహరించుకపోయారని, బాధితురాలి కుమారుడు భూపతి రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి గురువారం తెలిపారు.

## సింగరేణిలో సెప్టెంబర్ లో కంపెనీ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సెప్టెంబర్ నెల నుంచి కంపెనీ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రారంభం కానున్నాయి. భూపాలపల్లి లో సెప్టెంబర్–23,24 వ తేదీలలో బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్(మెన్), పవర్ లిఫ్టింగ్(మెన్, ఉమెన్), ఆర్జీ–3 డివిజన్ లో సెప్టెంబర్–25,26వ తేదీల్లో షటిల్ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, బెల్లంపల్లి ఏరియా లో అక్టోబర్–07,08వ తేదీలలో క్యారమ్, చెస్, ఆర్జీ–2 డివిజన్ లో అక్టోబర్–14,15వ తేదీల్లో కబడ్డీ, బాల్ బాడ్మింటన్, ఇల్లందు డివిజన్ లో అక్టోబర్–28,29వ తేదీలలో వాలీబాల్, మందమర్రి డివిజన్ లో నవంబర్–04,05వ తేదీలలో కల్చరల్, మణుగూరు డివిజన్ లో నవంబర్–12,13వ తేదీల్లో ఫుట్ బాల్, కార్పొరేట్ లో నవంబర్–18,19వ తేదీలలో లాన్ టెన్నిస్, బాస్కెట్ బాల్, ఆర్జీ–1 డివిజన్ లో నవంబర్ 25,26వ తేదీల్లో హాకీ, శ్రీరాంపూర్ డివిజన్ లో డిసెంబర్ 09,10 వ తేదీలలో అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్(ఉమెన్), కొత్తగూడెం డివిజన్ లో డిసెంబర్ 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు.

## సింగరేణి లో 31న 49వ త్రైపాక్షిక రక్షణ సమావేశం

**- 55వ సేఫ్టీ బహుమతుల పంపిణీ**

**- హాజరు కానున్న సిఅండ్ఎండి, డైరెక్టర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో 31వ తేదీన 49వ కంపెనీ లెవెల్ త్రైపాక్షిక రక్షణ సమావేశం శ్రీరాంపూర్ డివిజన్‌లో నిర్వహించనున్నారు. అదే విధంగా 55వ రక్షణ పక్షోత్సవాలు– 2020–23 బహుమతులు కూడా ఇక్కడే పంపిణీ చేయనున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10.00 గంటలకు త్రైపాక్షిక రక్షణ సమావేశం, సాయంత్రం 06.00 గంటలకు 55వ రక్షణ పక్షోత్సవాలు–2020–23 బహుమతుల పంపిణీ జరుగనుంది. ఈ కార్యక్రమానికి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు గౌతమ్ పోట్రు, ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి.సత్యనారాయణ రావు హాజరుకానున్నారు. సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

## అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



అకాల వర్షాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచనల మేరకు మాత్రమే బయటకు వెళ్లాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా అకాల వర్షాలు పడుతున్నాయని వీటిని గమనించి ప్రజలు పనులు ఉంటేనే బయటకు వెళ్లాలని అప్రమత్తం గా ఉండాలని కోరారు.

## వరద ప్రవాహాన్ని పరిశీలించిన మాజీ జడ్పీ చైర్ పర్సన్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీపేట– భూపతిపూర్ గ్రామాల మధ్యలోని వాగు అకాల వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయంగా ఉండటం తో స్థానిక నాయకులతో కలిసి వరద ప్రవాహాన్ని జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,విద్యుత్ స్తంభాలు,వైర్లను ముట్టుకోవద్దని,అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్,పట్టణ అధ్యక్షుడు అనిల్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఉదయ శ్రీ,మరంపెల్లి రాణి సాయి కుమార్, సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ,నాయకులు రామపతి రావు,ప్రశాంత్ రావు, కోల రాజు,సంతోష్ రావు,సత్యం రావు, అంబల రాము,నర్సయ్య,రవీందర్ రావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కరెంట్ షాక్తో పాడి గేదె మృతి...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం భూక్యా తండాలో ఒక రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. భూక్య సక్కు అనే రైతుకు చెందిన పాడి గేదె రాశి గుట్ట తండాలోని పోషమ్మ ఆలయం వద్ద ఉన్న హైమాక్స్ లైట్లు తగిలి కరెంట్ షాక్తో మరణించింది. సుమారు రూ. 60 వేల విలువైన ఈ పాడి గేదె మరణించడంతో రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వెల్గటూర్ మండల కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతి పత్రం అందించిన నాయకులు

**సూర్య /ఎండపల్లి/వెల్గటూర్**

వెల్గటూర్ మండల కేంద్రాన్ని పర్యాటక కేంద్రం గుర్తించాలనీ ఒక ప్రకటనలో కోరారు ధక్షిణ కాశీగా పేరు పొందిన మన కోటిలింగాల అభివృద్ధిలో వెనుక పడుతోంది. నిత్యం భక్తులతో రద్దిగా ఉండే ఈ ప్రాంతం రవాణా సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే జగిత్యాల బస్ స్టాండ్ నుండి వెల్గటూర్ కు వచ్చే బస్సులు కోటిలింగాల వరకు వెళ్ళేవిదంగా రవాణా సౌకర్యం కల్పించాలి. ధూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేయాలి. ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర ఆలయం ఒక ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి భక్తులకు ఆలయ ధర్శణాలకు వేములవాడ,కొండగట్టు మరియు ధర్మపురి నుండి స్తభంపల్లి వేంకటేశ్వర ఆలయం అదేవిదంగా కోటిలింగాల వరకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలి గతంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొన్ని కోట్లతో కోటిలింగాల,స్తంభంపల్లి ,కిషన్ రావుపేట నాగవల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలను అభివృద్ధి చేయటం జరిగింది. వేములవాడ నుండి కొండగట్టు,ధర్మపురి,స్తభంపల్లి , కోటిలింగాల వరకు టూరిజం ట్రావెల్ బస్సు ఏర్పటు చేయాలి.ఈవిదంగా అభివృద్ధి చేయటం వలన రానున్న రోజుల్లో వెల్గటూర్ మండల కేంద్రం పూర్తిగా ధైవక్షేత్రంగా మారుతుంది.

హరిత హెూటల్ ను వెంటనే ప్రారంభించాలి. హరిత హెూటల్ ప్రారంభించటం వలన భక్తులకు అందుబాలో ఉంటుంది. దాని పై అంతస్తు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణం చేసి భక్తులకు ప్రయాణీకులకు అంధుబాటులో ఉంచాలి. స్తభంపల్లి నుండి పాసిగామ కోటిలింగాల వరకు, కోటిలింగాల నుండి కప్పరావుపేట,షాకపూర్ నుండి కిశన్ రావుపేట్ వరకు అలాగే వెల్గటూర్ చౌరస్తా నుండి కుమ్మరిపల్లి మోడల్ స్కూల్ వరకు డి వైడర్ నిర్మాణం చేసి సెంట్రల్ లైట్ ఏర్పాటు చేయాలి తద్వార ప్రమాదాలు జరగకుండా నివారించె అవకాశం ఉంది. చరిత్రలో వెల్గటూర్ మండలం స్తభంపల్లి,పాసిగామ కోటిలింగాల, రాజక్కపల్లి కిశన్ రావుపేట్ ప్రాంతం మన చుట్టు ప్రాంతాలు వెలుగులోకి వస్తాయి.ఈ పరిసర ప్రాంతం పూర్తిగ హరితవనంగా మారి ప్రసిద్ధి చెందుతుంది. రాజులు ఏలిన నేల మునులు నడిచినా నేల శాతవాహన తొలి రాజధాని కోటిలింగాల. జైనులు బౌద్ధులకు ఈ ప్రాంతం ఒక చిహ్నం ఎన్నో ఆనవాళ్లు మన ప్రాంతం లో మ్యూజియం,కరీంనగర్ లో ఉంచడం జరిగింది. వాటిని వెంటనే మన ప్రాంతం లో మ్యూజియం ఏర్పాటు చేసి పురావస్తు శాఖ పర్యటనకు



సహకరించాలి. గతం లో పుష్కరాల సమయంలో 25 లక్షలు ప్రజలు రావటం జరిగింది మళ్ళీ పుష్కరాలు వస్తున్న సందర్భం లో అభివృద్ధి చేయాలని కోరుతున్నాం. రాజక్కపల్లి నుండి కోటిలింగాల ఆలయం వరకు బోటింగ్ ఏర్పాటు చేస్తే రాష్ట్రంలో కూడా ఒక పర్యటన కేంద్రంగా షూటింగ్ ప్రాంతంగా చరిత్రలో నిలిచిపోతుంది. అలగే వెల్గటూర్, రాజక్కపల్లి గ్రామ ప్రజల సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించడం,స్తంభంపల్లి, వెల్గటూర్ , ముత్తునూరు చెరువులకు లిఫ్ట లు కలిగి ఉండడం అన్ని సౌకర్యలు కలిగి ఉండటం,రాజక్కపల్లి నుండి కోటిలింగాల ఆలయం బోటింగ్ వరకు బోటింగ్ ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక పర్యటన కేంద్రంగా షూటింగ్ ప్రాంతంగా చరిత్రలో నిలిచిపోతుంది వ్యవసాయ కలశాల పనులు ప్రారంభిస్తే ఈ మండలం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి మండలంగా నెంబర్ వన్ మండలంగా పేరొస్తోంది.ఈ ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందని మనవి చేస్తున్నాం మన వెల్గటూర్ మన గోదావరి మన తెలంగాణ మన నీళ్లు మన నిధులు మన ప్రభుత్వం మన అభివృద్ధి.అవుతుందని ఆశిద్దాం అని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం కాట్నపెల్లి గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా గురువారం పలు ఇండ్ల లోకి నీరు చేరింది. వరద నీరు ఇండ్ల లోకి రావడం తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి సహాయక చర్యలు చేపట్టారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలం లో నీ లక్చక్కపేట గ్రామానికి తోట మహేష్ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై గీత తెలిపారు.వారి వివరాల ప్రకారం తోట మహేష్ టైల్స్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 23 న మద్యం తాగిన మైకంలో ఇంటిలో ఉన్న వ్యవసాయ పనులు కోసం తెచ్చుకున్న క్రిమిసంహారక మందు తాగాడు.గమనించిన గ్రామస్తులు చికిత్స నిమిత్తం కరీంనగర్ నగరంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై గీత పేర్కొన్నారు.కాగా మృతుని భార్య రజిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గీత పేర్కొన్నారు.కాగా మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన సత్యసాయి ట్రస్ట్ బాధ్యులు.

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ప్రభుత్వం అనుబంధంగా రాగి జావ పంపిణీ కి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సాధ్యమైందని సత్యసాయి ట్రస్టు బాధ్యులు ఎమ్మెల్యే ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.2015 లో 50 మంది పిల్లలతో జగిత్యాలలో నాగేంద్ర నగర్ కాలనీ స్కూల్ రాంబజార్ స్కూల్ ల లో ప్రారంభమై నేడు రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల పాఠశాలలో 16 లక్షల 20 వేల మందికి విస్తరించింది. ఈ సేవా కార్యక్రమం వల్ల ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బీద మధ్యతరగతి పిల్లల కు పోషకాహారం తో లబ్ది చేకూరుతుంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మన్ ని, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని ఇతర మంత్రుల తో సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ తరపున మాట్లాడి త్వరిత గతిని ప్రభుత్వం తో ఒప్పందం కావడానికి ఎంతో కృషి చేసిన సంజయ్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ తెలంగాణ భాద్యులు ఊటూరి శ్రీకాంత్ , తాటిపర్తి దశరథ్ రెడ్డి , పోచంపల్లి కొమరయ్య జిల్లా ఉపాధ్యాయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.




## 16 గ్రామపంచాయితీలు...158 వార్డులు...32574 ఓట్లు

### - రామగిరి మండలం లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పబ్లికేషన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో 16 గ్రామపంచాయితీలు...158 వార్డులు... 32574 ఓట్లు ఉన్నాయి. ఈ మేరకు గురువారం సెంటినరీ కాలనీ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బద్రి శైలజరాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్ లు డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేశారు. ఆదివారంపేటలో 8 వార్డులు 1251 ఓట్లు, బేగంపేట 12 వార్డులు 3188 ఓట్లు, బుధవారంపేటలో 8 వార్డులు 1374 ఓట్లు, చందనపూర్ లో 8 వార్డులు 1037 ఓట్లు, జల్లారం లో 10 వార్డులు 1477 ఓట్లు, కల్వచర్లలో 12 వార్డులు 4505 ఓట్లు, లద్నాపూర్ లో 10 వార్డులు 1999 ఓట్లు, లొంకకేసారంలో 8 వార్డులు 486 ఓట్లు, ముస్త్యాలలో 8 వార్డులు 1267 ఓట్లు, నాగేపల్లి 10 వార్డులు 2089 ఓట్లు, నవాబుపేటలో 8 వార్డులు 834 ఓట్లు, పన్నూర్ లో 14 వార్డులు 5541 ఓట్లు, పెద్దంపేట లో 10 వార్డులు 482 ఓట్లు, రాజాపూర్ లో 8 వార్డులు 1014 ఓట్లు, రత్నాపూర్ లో 12 వార్డులు 3045 ఓట్లు, సుందిల్లలో 12 వార్డులు 2985 ఓట్లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ షరీఫ్, కవిత, పంచాయితీ సెక్రటరీ పెద్దపల్లి స్వప్న, ఆపరేటర్ లు బోడ వెంకటేష్, నూతన, తదితరులు పాల్గొన్నారు.



## బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల స్పూర్తితో ఉద్యమిస్తాం

### - సీపీఐ, సిపిఎం

**సూర్య కరీంనగర్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2000 ఆగస్టు 28న బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో పోలీసుల కాల్పుల్లో బాలస్వామి, విష్ణువర్ధన్, రామకృష్ణలు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేసుకుంటూ, వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, నాటి టిడిపి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుకూలంగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారమోపిందని, దానిని వ్యతిరేకించి జరిగిన పోరాటమే నాటి ప్రభుత్వాన్ని కూల్చే స్థాయికి దారితీసిందని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో మోటార్లకు మీటర్లు అమర్చే ప్రయత్నం చేస్తోందని, ఆ చట్టం రద్దు అయ్యేంతవరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పైడిపెల్లి రాజు, గుగులోతు తిరుపతి నాయక్, బూడిద సదాశివ, గజ్జెల శ్రీకాంత్, కూన రవి, కాంపెల్లి అరవింద్, కసిబోజుల సంతోష్ చారి, అజయ్, సాంబయ్య ప్రజ్వల్, సిపిఎం నాయకుడు గుడికందుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మండపాల్లో కొలువుదీరిన గణనాథులు

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం గణనాదులను మండపాల్లో కొలువుతీరాయి భక్తులు గణనాథులనుప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే మండల కేంద్రంలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి వినాయకుని మండపంలో కొలువుదిరారు భక్తులు తొమ్మిదోలపాటు భక్తి శద్ధతో వివిధ అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం 9వ రోజు వినాయకులను ఊరేగింపుతో తీసుకువెళ్లి కుంటల్లో చెరువులో నిమజ్జనం చేస్తారు.



## మానవసేవే మాధవసేవ...

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు ప్రమాదం ఎదుర్కొనే పరిస్థితి నెలకొనడంతో దానిని దృష్టిలో పెట్టుకుని వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఒక మంచి ఆలోచనతో ఎన్.ఎస్.యు.ఐ నాయకుడు మహేష్ ఆ గుంతలను గుర్తించి వాటిని గురువారం తన జన్మదినం సందర్భంగా రోడ్డు మార్గంకు మరమ్మతులను తన సొంత ఖర్చులతో చేయడం జరిగింది. మన రోడ్డు – మన బాధ్యత తో ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్ ను కలిసిన బీసీ రాజ్యాధికార సమితి నాయకులు

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్ ను బీసీ రాజ్యాధికార సమితి నాయకులు కలసి పుష్ప గుచ్చం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్ ను కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు బీసీల సమస్యల పట్ల చర్చించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి నాయకులు, పలువురు ఆయన వెంట పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఈవోగా ఎల్ రమా దేవి నియామకం

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా ఎల్.రమా దేవిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్.రమా దేవి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా ఎండోమెంట్స్ విభాగంలో సాధారణ విదేశీ సేవా నిబంధనలు, షరతులపై డిప్యుటేషన్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో రాజన్న ఆలయ ఎల్ రమాదేవికి ఈవోగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సైతం ఎల్ రమాదేవి రాజన్న ఆలయ ఈవోగా పనిచేశారు.

## కోటిలింగాల గోదావరి వరద నీరు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య ఎండపల్లి/ వెల్గటూర్3**



వెల్గటూర్ మండలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డీవో మధుసూదన్ లు శుక్రవారం కోటిలింగాల గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం స్తంభంపల్లి పెద్ద చెరువు ను పరిశీలించి. భారీ వర్షాల నేపథ్యంలో చెరువులోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువు తూము పక్కన కుడివైపు గతంలో బుంగ పడిన స్థలంలో మరోసారి మట్టి కుంగి గుంతలాగా ఏర్పడింది. ఈ నేపథ్యంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో మధుసూదన్, తహశీల్దార్ శేఖర్, సీఐ రాం నర్సింహా రెడ్డిలు బుంగ పడిన స్థలంలో ఇసుక బస్తాలు వేసి తాత్కాలికంగా నష్ట నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా గోదావరి వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ, యాగండ్ల గంగయ్య, ఎస్సై ఉమాసాగర్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్**

**సూర్య బోయినపల్లి**

రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు రాజన్న సిరి సిల్ల జిల్లాలో కూడా భారీ వర్షాలు ఉన్నందున బోయినపల్లి మండల ప్రజలు రైతులు అప్రమ త్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళద్దని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురువారం తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నందున ప్రజలు విద్యుత్ వైర్లకు, స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండవద్దని తెలిపారు. విద్యార్థులు యువకులు వాగుల పొంటి, చెరువుల పొంటి వెళ్ళవద్దని ఉన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భారీ వర్షాలు అనే పద్యంలో ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ తగు సూచనలు ఇస్తున్నారని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర జలాశయాలు సందర్శించిన ఈఎన్సి

**- వరద పరిస్థితిపై అధికారులతో సమీక్ష**

**సూర్య బోయినపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయి నపల్లి మండలం మానువాడ వద్దగల శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా వర ద నీరు వస్తున్నాడంటతో ఈఎంసి మధుసూదన్ రావు రాజరాజేశ్వర జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వేములవాడ ఆర్డీవో రాధా బాయ్, ఎస్సి సుమతీదేవి, డిఈ అంజయ్య, అడిషనల్ ఈఎన్సి సత్యనారాయణ,ఎంపీడీవో జయశీల, డిప్యూటీ తాసిల్దార్ భూపేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్లతో పరిశీలించారు. భారీ వర్షం సందర్భంగా లోతట్టు గ్రామాల ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు చేయూత

**సూర్య ఎలిగేడు**



మండలం లోని దూళి కట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యానభ్యశించి ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 2000,ద్వితీయ స్థానం సాధించిన విద్యార్తికి రూ. 1000 నగదు తో పాటు స్కూల్ బ్యాగ్స్, షూ స్, నోట్ బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ ను గురువారం అందేశారు. గత 10 ఏళ్ల నుండి ఉన్న ఊరికి ఎంతో కొంత చేయూత ను అందిస్తానని అన్న మాటకు కట్టుబడి పని చేస్తున్నట్లు బుద్దినేని సత్య నారాయణ రావుతెలిపారు.పాఠశాల లో నాణ్యమైన తాగు నీరు అత్యవసరంగా భావించి ప్యూరిఫైయార్ వాటర్ కావాలని హెచ్ ఎం బిజిలి సదయ్య తన దృష్టికి తెగ వెంటనే స్పందించిన సత్య నారాయణ రావు రూ. 21 వేల నగదు ను తన తండ్రి బుద్దినేని వెంకట్ రావు జ్ఞాపకర్థం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సత్య నారాయణ రావు ను హెచ్ ఎం సదయ్య, మిగిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సంవత్సరం హెడ్ మాస్టర్ %ఝుఝుఝుష్ట్ర% గారు పిల్లలకు బోర్ వాటర్ త్రాగడానికి ఇబ్బంది పడుతున్నారు, వాళ్ళకి %=ా% వాటర్ ప్యూరిఫైయర్ కావాలి అని అడగ గానే 21000 రూపాయలు తన తండ్రి గ్యాపకార్థం ఇచ్చి తన అవుధార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ సదయ్య గారు మరియు మిగతా సిబ్బంది సత్యనారాయణ రావు అభినందించారు.

## వర్షాలనేపథ్యంలో పోలీస్ల భద్రత చర్యలు

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు చందుర్తి మండ లంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృ తంగా ప్రవహిస్తున్నాయి.ఇట్టి పరిస్థితి తులను గురువారం రోజున చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, చందుర్తి ఎస్సై జె రమేష్తో కలిసి పరిశీలించి భద్రత చర్యలు చేపట్టారు దీనిలో భాగంగ మండలంలోని మల్యాల, మూడపల్లి, తిమ్మాపూర్, ఎన్గల్, గ్రామాలను సందర్శించారు. కల్వర్టులు, వాగులు వద్ద వరద ముప్పు ఉండటంతో బారికేడ్లు, తాడులు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. సిబ్బందిని నియమించి, పహారా సూచనలు ఇచ్చారు. గ్రామస్థులు జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదిం చాల్సిందిగా సూచించారు. మండలంలోని ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితిలో తప్ప ఎవరు కూడా బయటకు రాకూడదని చేపల వేటకు వెళ్ళవద్దని రైతులు వ్యవసాయ పొలాల వద్ద తడిసిన విద్యుత్ స్థంబాలు, స్టాటార్లను, ముట్టుకుంటే ప్రమా దం జరిగి ప్రాణాపాయం జరుగుతుంది కావున జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాజన్న దర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య,వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమ శాఖ మాత్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించడంతో పాటు స్వామివారికి ప్రీతి పాత్రమైన కోడె మొక్కు చెల్లించారు.అటు తదుపరి కళ్యాణ మండపంలో వేద పండితులు,ఆలయ అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించా రు.వారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి రాధాబాయి స్వామివారి శేషవస్త్రం సమర్పించి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వ హణాధికారి జి.శ్రవణ్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, టెంపుల్ పరిశీలకులు నూగూరి నరేందర్, ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య,వేములవాడ**

వినాయక చవితి పర్వదినం సంద ర్భంగా వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామి,లక్ష్మీ గణపతి స్వామిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం వేములవాడ పట్టణం లో పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు.వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. వినాయక ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు మండపాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపలకు ఉచితంగ విద్యుత్ అందజేస్తుందని అన్నారు

## వాడి గ్రామాన్ని ముంచేత్తిన వరద - భయం గుప్పిట్లో ప్రజలు

**- గత వందేళ్లలో ఎప్పుడు రాని ఇలాంటి పరిస్థితి**

**- వాట్సాప్ వీడియో ద్వారా వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సూర్య మోపాల్**



గత వందేళ్లలో ఎప్పుడు ఇంతలా వరద గ్రామములోకి రాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండలం లోని హౌన్నాజీ పేట నడిమి తండా ప్రాంతంలో ఉన్న ముత్యాల చెరువు వాగు, తెగిపోవడంతో వాడి వాగు లోకి హౌన్నాజి పేట చెరువులోకి నీరు ఉధృతంగా ప్రవహించాయి. వాగులో, చెరువులో నిండిన నీరు వాడి గ్రామంలోకి ముంచేత్తాయి. ఒకే సారి ఊరిలోకి, వరద రావటంతో ప్రజలు బయందోళనకు గురయ్యారు. కొన్ని ఇండ్లలోకి వరద నీరు చేరుకుంది. చుట్టు పక్కల ఉన్న దాబా ఇళ్ల లోకి ప్రజలు చేరుకున్నారు. ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా వర్షం కురుస్తుండడం, ఒక వైపు ఊరిలో నుంచి వరద ప్రవహిస్తుండడంతో గ్రామస్తులకు ఏమి చేయలో అర్థము కాలేదు, బ్రిడ్జి పనులు పూర్తి అవ్వడంతో గండం తప్పిందని, లేదంటే ఇంకా గ్రామంలోకి వరద పొటెత్తేదని గ్రామస్థులు తెలిపారు.

**నీట మునిగిన పంట పొలాలు:**

వరద ఉదృతంగా రావడంతో పొలాలన్నీ నీట మునిగాయి. వాగును తలపించేలా పొంగి పోర్లయి, పంట పొలాల్లో ఇసుక తెప్పలు, చెట్లు, చెత్త చెదారం కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి. జిల్లా సంబంధిత అధికారులు మా గ్రామాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. స్థానిక జర్నలిస్ట్ వాట్సాప్ వీడియో ద్వారా తెలుసుకున్న కలెక్టర్, వరద ఉద్రితిని పరశీలించి, స్థానిక అధికారులకు సూచనలు చేసి, వరద నుంచి ప్రజలను కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## గంజి వాగు వద్ద గల తాత్కాలిక రోడ్డు కోత

**- ప్రజలకు,ప్రయాణికులకు ఇబ్బంది**

**- వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**

**సూర్య బోయినిపల్లి..**



మండలం స్తంబంపల్లి గ్రామంలో ని గంజి వాగు వద్ద గురువారం కురిసిన వర్షాలకు తాత్కాలిక మట్టి రోడ్డు కొట్టుక పోయింది.మాజీ సర్పంచ్ జ్యోతి కరుణాకర్ మాట్లాడుతూ హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయడం జరిగింది. పిల్లర్స్ లెవెల్ వర్క్ జరిగింది. అట్టి బ్రిడ్జి నిర్మాణం పనులు నిలిపివేసి 16 నెలలు గడుస్తున్న , ఇట్టి సమస్యపై అధికారుల చుట్టూ, స్థానిక ఎమ్మెల్యే చుట్టూ పలుమార్లు తిరిగి వినతి పత్రం ఇచ్చిన ఎలాంటి స్పందన లేదు. ఎలాగైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి చిన్నపాటి వర్షం పడితే కల్వర్టు తెగిపోయి రెండు నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు.వెంటనే బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు బొంగాని అశోక్ గౌడ్, బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు బత్తిని కమలాకర్, తాజా మాజీ సర్పంచ్ జ్యోతి కరుణాకర్, అక్కెనపల్లి అజయ్ కుమార్, సురేష్ కుమార్, తంగళ్ళపల్లి లక్ష్మణ్, శంకరయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కవ్వంపల్లిని పరామర్శించిన నాయకులు

**సూర్య-మానకొండూర్**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు,మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా మున్నూరు కాపు సంఘం మానకొండూర్ మండల అధ్యక్షులు కడారి ప్రభాకర్,కరీంనగర్ వాల్మీకి నగర్ లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కొండపల్కల మాజీ ఉప సర్పంచ్ తోట రాజమౌళి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండి సంపత్,బొల్లం శ్రీనివాస్,గట్టు తిరుపతి ఉన్నారు.